WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 17, 2024 | సంపుటి - 20 | సంచిక 366 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉదయమే పర్మిట్ రూమ్‌లు తెరవద్దు

### మందుబాబులకు వార్నింగ్ ఇచ్చిన ఎమ్మెల్యే



**నల్గొండ, నినాదం:**

మందు బాబులపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయమే పర్మిట్ రూమ్‌లకు అనుమతించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం మునుగోడు పట్టణంలోని పలు వైన్ షాపుల్లో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్మిట్ రూమ్‌ల్లో మద్యం తాగుతున్న మందు బాబులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి మాట్లాడారు. 2లో..




## హోటల్ గదిలో నర్సింగ్ విద్యార్థిని మృతి

- అనుమానాస్పదంగా ఆత్మహత్య
- కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్:**

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న అంజయ్యనగర్‌లోని ఓ హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లకు చెందిన విద్యార్థిని (23). హైదరాబాద్‌లో గణేశ్ వేడుకలను చూసేందుకు రెండు రోజుల క్రితం ముగ్గురు స్నేహితులతో కలిసి ఆమె నగరానికి వచ్చారు. 2లో..



## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- జీహెచ్‌ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు ఏర్పాటు
- ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మంత్రి పొన్నం పూజలు
- నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి
- మహాగణపతి దర్శనాల నిలిపివేతతో భక్తుల నిరాశ

2లో..





కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై

## లైంగికదాడి కేసు

పార్టీ కార్యక్రమాలకు దూరం చేస్తూ జనసేన ప్రకటన

**హైదరాబాద్,సెప్టెంబర్16(నినాదం):**

తెలుగు, తమిళ చిత్రసీమలతో పాటు హిందీలోనూ పేరు ఉన్న నృత్య దర్శకుడు జానీ మాస్టర్ చిక్కుల్లో పడ్డారు. ఆయన మీద లైంగిక వేధింపుల కేసు నమోదు అయ్యింది. 2లో..

# ఆ రక్షకుడెవరు..?

## • ఇంటెలిజెన్స్ ఆరా..! • నినాదం కథనాల కలకలం



మూగజీవుల అక్రమ రవాణాదారులకు ఉచ్చు బిగుసుకుంటున్నది. జిల్లాలు దాటించి వాటి బలిలో పాలుపంచుకుంటున్న రక్షకుడిపై ఆరా మొదలైంది. సోమవారం ఆసిఫాబాద్ లో సదరు అధికారి పై ఇంటలిజెన్స్ రహస్య విచారణ చేసినట్లు సమాచారం. ఈ రవాణాలో ప్రధాన సూత్రధారి ఒకరు ఆ ప్రాంతం నుంచి పరారైనట్లు సమాచారం. కొంతకాలంగా నినాదంలో వస్తున్న వరుస కథనాలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి.

**(ప్రత్యేక ప్రతినిధి, –నినాదం న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి నిరంతరాయంగా జరుగుతున్న పశువుల అక్రమ రవాణాపై నినాదం దినపత్రికలో వరుసగా కథనాలు రావడంతో, అక్రమ రవాణాకు సహకరిస్తున్న అధికారులలో అలజడి మొదలైంది. ఇన్ని రోజులపాటు చీకటిలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం బహిర్గతం కావడంతో, అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారు, సూత్రధారులు, పాత్రధారులు ఉలికిపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్న మూగజీవాల అక్రమ రవాణాను నినాదం దినపత్రిక వెలుగులోకి తీసుకు రావడంతో, ప్రభుత్వం ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా విచారణ ప్రారంభించినట్లు సమాచారం. తాజాగా 'మూగజీవాల బలికి రక్షకుడి అండ' పేరుతో ఒక పరిశోధనాత్మక కథనం ప్రచురితమైంది. దీంతో ఇంటలిజెన్స్ వర్గాలు స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలిసింది.అక్రమ రవాణాకు సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులపై వేటు తప్పదని తెలుస్తోంది. ప్రతినిత్యం అసిఫాబాద్,సిర్పూర్( టి) డివిజన్ల పరిధిలోని సరిహద్దు గ్రామాలకు మహారాష్ట్ర చత్తీస్ గఢ్

▸▸తరువాయి2లో..

## అంతావాళ్లే ఆపేదెవరు?

**కాగజ్‌నగర్, సెప్టెంబరు16(నినాదం):**

ఆసిఫాబాద్ జిల్లామీదుగా నిత్యం జరుగుతున్న గోవుల అక్రమ రవాణా ఆగటంలేదు. పట్టుబడ్డ కొన్ని గంటల వ్యవధిలోనే ఆదివారం రాత్రి మరో నాలుగు వాహనాలు దొరికాయి.విశ్వహిందు, భజరంగ్ దళ్ సభ్యుల సమాచారంతో పశువుల వాహనాలను స్వాధీనపర్చుకుని పోలీసులు ఎన్నిసార్లు కేసులు విధించినా పశువులమాఫియా తగ్గేదేలే దన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తమ రవాణా మాత్రం ఆపేదేలేదని ప్రత్యక్షంగానే ప్రభుత్వయంత్రాంగానికి సవాలు విసురుతున్నారు.



భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్

## అతలాకుతలం

### ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న గంగానది

**లక్నో,సెప్టెంబర్16(నినాదం):**

ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలమవుతుంది. రాష్ట్రంలోని నదులు గంగా, శారదా, గాగ్రా తదితర నదులు ప్రమాదకర స్థాయిని మించి పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా శనివారం మీరట్‌లోని మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో 10 మంది మరణించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని జిల్లా మేజిస్ట్రేట్ దీపక్ మీనా వివరించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో నీట మునిగి మరో నలుగురు మృతి చెందారని తెలిపారు. ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే వెల్లడించింది.

▸▸తరువాయి2లో..

మీ ఫామ్‌హౌస్‌లల్లో

# జిల్లేళ్లు మొలిపిస్తా



' సీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టిండు. అలాంటిది తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడానికి పదేళ్లు సరిపోలేదా? మీ ఫామ్ హౌస్‌లలో జిల్లేడు మొలిపిస్తా.. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం లోపల పెట్టిస్తున్నం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అలాగే చాకలి ఐలమ్మ పేరుతో మహిళా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి పేరుతో తెలుగు వర్సిటీకి పేరు పెట్టబోతున్నామని అన్నారు. ఐదేళ్లు మహిళకు మంత్రి వర్గంలో చోటు ఇవ్వని సన్నాసులకు మహిళా అభివృద్ధి గురించి ఏం తెలుస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు.



**హైదరాబాద్,సెప్టెంబర్16(నినాదం):**

తెలంగాణ సచివాలయం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి సుదీర్ఘంగా విమర్శలు చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అని.. రాష్ట్రాన్ని కాపాడేది కూడా తామే అని రేవంత్ చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే.. దాన్ని తీసేస్తామని బీఆర్ఎస్ నేతలు అనడంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో..

### పదేళ్లపాటు తెలంగాణ తల్లి విగ్రహం ఎందుకు పెట్టలే

- సచివాలయం ముందు కెసిఆర్ విగ్రహం పెట్టాలని చూశారు
- రాజీవ్ లేకుంటే దేశంలో ఐటి ఎక్కడుండేది
- పదేళ్లపాటు కుటుంబ పాలన చేసి.. గాంధీలపై విమర్శలా
- రాజీవ్ విగ్రహాన్ని తొలగించే దమ్ముందా
- రాజీవ్ విగ్రహావిష్కరణ సభలో కెసిఆర్ కుటుంబపై సిఎం రేవంత్ ఫైర్



## గణపతి నిమజ్జనం.. అంతా ప్రశాంతం

- కోలాహలంగా మంత్రపురి గోదావరి
- నిమజ్జనంలో 90 విగ్రహాలు
- సుమారు 80 మందితో పోలీసు బందోబస్తు
- పర్యవేక్షించిన డిఎస్పీ వెంకటరమణ

**మంథని సెప్టెంబరు 16(నినాదం):**

మంథని పట్టణంలో సోమవారం గణపతి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.రామగుండం డిఎస్పీ ఎం వెంకటరమణ పర్యవేక్షణలో పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. ఐటి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలమేరకు సింగరేణి ఆర్జీ 3 జియం సుధాకర్ రావు భారీ క్రేన్ ఏర్పాటు చేసారు. స్థానిక మున్సిపల్ ఛైర్ పర్సన్ పెంద్రు రమ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించగా, పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటుచేసిన సుమారు 90 గణపతి విగ్రహాలకు నిమజ్జనం జరిగింది. నిర్వహణ కార్యక్రమంలో నినాదం దినపత్రిక సిఇఓ మోహన్ పూసాల, మున్సిపల్ కమిషన్ జి మల్లికార్జున్, తహసీల్దార్ రాజయ్య, ఇరిగేషన్ ఎఇ శరత్, మంథని ఇన్స్ పెక్టర్ బి రాజు గౌడ్,ఎస్సై రమేష్ ఆయా శాఖల సిబ్బంది ఉన్నారు.

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

- విధివిధానాలు ఖరారు చేస్తున్న కేబినేట్ కమిటీ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్



రేషన్ కార్డులు, హెల్త్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది.అక్టోబర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. సోమవారం కేబినెట్ సబ్ కమిటీ భేటీ జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు.



**హైదరాబాద్, సెప్టెంబర్16(నినాదం):**

కొత్త రేషన్ కార్డు విధివిధానాలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. తెల్ల రేషన్ కార్డు అర్హులు ఎవరనేదానిపై వచ్చే భేటీలో నిర్ణయిస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నారనేదానిపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డుల నిబంధనలు ఎలా ఉండాలని పార్టీలకు లేఖ రాశామన్నారు.. కొంత మంది ప్రజాప్రతినిధులు విలువైన సూచనలు చేశారు. వచ్చిన సూచనలన్నీ సమావేశంలో చర్చించామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. అందరికి ఆరు కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామన్నారు.

02

## సామాన్యుడికి కూరగాయాలు

### కొండెక్కిన కాయగూరల ధరలు

- భగ్గుమంటున్న రేట్లు..ఏది కొన్నా రూ. 60 పైమాటే
- పెరిగిన వంటనూనె ..పప్పుల ధరలు
- చుక్కల్లో రేట్లు.. సామాన్యుడి బెంబేలు

### ఏదైనా కేజీ 60 పైనే..!

గడిచిన పక్షం రోజులుగా కూరగాయల ధరలు భారీగా పెరగడంతో ఏది ముట్టుకున్నా కేజీ రూ. 80పైనే పలుకుతోంది. కిలో ఉల్లిగడ్డ రూ. 60 పలుకుతుండగా దీంతో పాటు ఉపయోగించే పచ్చిమిర్చి రేటు కేజీ రూ. 80 పలుకుతోంది.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 16(నినాదం):**

ఈ ఏడాది వానలు ఆగమాగం చేశాయి. ఎడతెరపి కురిసిన వర్షాలు సామాన్యుడికి కష్టాలు తెచ్చి పెట్టాయి. వానలు, వరదల ప్రభావం కూరగాయలపై పడింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 2లో..



## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు

జానీ మాస్టర్ తనను కొంత కాలంగా వేధిస్తున్నారని, తన మీద లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని 21 సంవత్సరాల వయసు ఉన్న అమ్మాయి ఆరోపణలు చేసింది. సదరు మహిళా నృత్య దర్శకురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జానీ మాస్టర్ మీద ఫిర్యాదు చేసిన అమ్మాయి ఆయనతో పాటు కొన్ని సినిమాలకు పని చేసినట్లు సమాచారం. సాంగ్స్ షూటింగ్ కోసం చెన్నై, ముంబై వంటి నగరాలకు వెళ్ళినప్పుడు... అవుట్ డోర్ షూటింగ్ చేసే సమయాల్లో తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు సదరు మహిళ పేర్కొంది. అదే విధంగా , అలాగే హైదరాబాద్ సిటీలోని నార్సింగిలోని తన నివాసంలో కూడా పలుమార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జానీ మాస్టర్ మీద ఫిర్యాదు చేసిన మహిళ నార్సింగి నివాసి అయినప్పటికీ... ఆమె ఫిర్యాదు ఇచ్చినది మాత్రం రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో! ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదుపరి విచారణ కోసం కేసును నార్సింగికి బదిలీ చేశారు. రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆయన మీద కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో వినబడుతోంది. ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ ఉన్నారు. కొన్ని నెలల క్రితం ఆయన మీద సతీష్ అనే మాస్టర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొందరు లేడీ డ్యాన్సర్లు, కొరియోగ్రాఫర్లకు ఫోన్ చేసి జానీకి వ్యతిరేకంగా మాట్లాడమని సతీష్ చెబుతున్నట్లు ఆయన భార్య అలీషా చెప్పారు.

## జానీ మాస్టర్‌కు జనసేన షాక్

**అమరావతి:** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆయనపై అత్యాచారం కేసు నమోదవ్వడంతో జనసేన పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. జనసేన పార్టీలో జానీ మాస్టర్ క్రీయాశీలకంగా పనిచేస్తుండటంతో కేసు నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జానీని పార్టీ ఆదేశించింది. ఈమేరకు జనసేన అధికారిక ప్రకటనను విడుదల చేసింది.

## భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్ అతలాకుతలం

పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఇక బుదాన్‌లో గంగా నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తుంది. అరియాతోపాటు పలు ప్రాంతాల్లో యమున నది ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. అలాగే లక్ష్మీపూర్ ఖేర్‌లో శరదా నది, బారాబంకితోపాటు అయోధ్యలో గాగ్రా నది పరవళ్లు తొక్కుతూ ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తుందని విపత్తు నిర్వహణ కమిషనర్ తన నివేదికలో స్పష్టం చేశారు. గత 24 గంటల్లో 2.2 మి. మీ. వర్షపాతం నమోదయిందని విపత్తు నిర్వహణ కమిషనర్ కార్యాలయం పేర్కొంది. ఇక గంగ, యమునా నదులకు వరద పోటెత్తడంతో.. ప్రయాగ్ రాజ్‌లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమైనాయి. అలాగే నగరంలోని పలు కాలనీలు సైతం నీటి మునిగాయి. జిల్లాలోని 15 ప్రాంతాలు వరద తాకిడికి గురయ్యాయని ఉన్నతాధికారులు వివరించారు. దీంతో నిరాశ్రయులైన వందలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు వెల్లడిరచారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వారు స్పష్టం చేశారు.

## ఉదయమే పర్మిట్ రూమ్‌లు తెరవద్దు

ఉదయాన్నే ఇలా మందుకు బానిస అయి వైన్ షాపులకు వస్తే.. కుటుంబ పరిస్థితి ఏమిటంటూ వారిని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దీంతో వారంతా మౌనంగా ఉండిపోయారు. దీంతో మద్యం తాగుతున్న వారిని పర్మిట్ రూమ్‌ల నుంచి బయటకు పంపేశారు. పర్మిట్ రూముల్లోకి ఉదయమే ఎవరిని అనుమతించ వద్దంటూ వైన్ షాపుల యజమానులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ప్రజలు అధిక మద్యం సేవించడాన్ని నిర్మూలించేందుకే తాను వైన్ షాపులను పరిశీలించినట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నారా? అంటూ వైన్ షాపు యజమానులను ఈ సందర్భంగా ఆయన ఆరా తీశారు. అలాగే నకిలీ మద్యం విక్రయిస్తున్నారా? అంటూ వైన్ షాపు నిర్వాహకులకు ప్రశ్నించారు. వైన్ షాపులోని మద్యం బాటిల్స్‌లపై లేబుల్స్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి పరిశీలించారు.

## హోటల్ గదిలో నర్సింగ్ విద్యార్థిని మృతి

వీరిలో ఓ యువతి, మరో ఇద్దరు యువకులు ఉన్నారు. వీరంతా చిన్న అంజయ్యనగర్‌లోని హోటల్‌లో దిగారు.ఆదివారం రాత్రి భోజనం ముగించుకుని స్నేహితులు బయటకు వెళ్లారు. తనకు తలనొప్పిగా ఉందని విద్యార్థిని వారి వెంట వెళ్లకుండా హోటల్ గదిలోనే ఉండిపోయింది. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు స్నేహితులు తిరిగి వచ్చారు. గదికి లోపలి నుంచి గడియ వేసుకుని ఎంతకీ తీయలేదు. హోటల్ సిబ్బందికి చెప్పడంతో వారు మాస్టర్ కీతో తలుపు తీశారు. విద్యార్థిని లోపల ఫ్యానుకు ఉరివేసుకుని మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. తమ కుమార్తెపై అత్యాచారం చేసి హత్య చేశారని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనిపై గచ్చిబౌలి పోలీసులకు వారు ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మృతిపై అనుమానాలున్నాయని యువతి తండ్రి తెలిపారు. ఆమె ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని చెప్పారు. ఆమె స్నేహితులు, హోటల్ సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేశారు.

## అక్టోబర్‌లో అర్హులందరికీ రేషన్ కార్డులు

గత ప్రభుత్వం 49 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చింది..అవి కూడా బై ఎలక్షన్ వచ్చిన నియోజకవర్గాల్లోనే రేషన్ కార్డులు ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రమంతా ఏ నాడు రేషన్ కార్డులు ఇవ్వలేదు . మేం పారదర్శకంగా రేషన్ కార్డులు జారీ చేస్తాం. సెప్టెంబర్ 21 నమరో సారి కేబినెట్ సబ్ కమిటీ భేటీ ఉంటుంది. ఈ నెలాఖరులోగా కేబినెట్ కమిటి రిపోర్ట్ ఇస్తుంది. అక్టోబర్ లో అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్: గణెశ్ నవరాత్రులు విజయవంతమయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ..ప్రభుత్వం తరపున నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని.. మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇచ్చినట్లు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ 135, మొత్తం జీహెచ్ఎంసీ పరిధిలో 300కు పైగా క్రేన్‌లు అందుబాటులో ఉంటాయని వివరించారు. నిమజ్జన ఉత్సవాలకు ప్రజలు సహకరించాలని కోరారు. వీలైనంత వరకు మంగళవారం రాత్రి లోపు నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ చెప్పారు. హైదరాబాద్ జంట నగరాలకు సంబంధించి గణెళిష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడిరచారు. మహాగణపతి నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లు పొన్నం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మొదటిసారి మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చామని తెలిపారు. శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో నిర్వాహకులు పూజ కార్యక్రమాలు చేశారన్నారు. మంగళవారం నిమజ్జన ఘట్టమని.. భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. 360 క్రేన్లు హైదరాబాద్ మొత్తం ఏర్పాటు చేశామని తెలిపారు. సమయానికి నిమజ్జనం పూర్తి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఎల్లుండి వర్కింగ్ డే అని ఆలోపు నిమజ్జనం పూర్తి చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మధ్యాహ్నం మహాగణపతి గంగమ్మ ఒడికి చేరనున్నారు. నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా ఈరోజు ఉదయం ఖైరతాబాద్ గణనాథుడి వద్ద కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే మహాగణపతి వద్దకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. సోమవారం బడా గణెళిష్ దర్శనానికి భక్తులకు అనుమతి నిరాకరించారు. నాలుగు వైపులా బారికేడ్లును పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణెళిష్ వద్దకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెను తిరిగారు.



# మీ ఫామ్‌హౌస్‌లలో జిల్లేళ్లు మొలిపిస్తా



**మొదటిపేజీ తరువాయి**

పదేళ్లుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా పామ్‌హౌజ్‌లు, ప్రగతిభవన్‌లు, కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులు కట్టుకున్నారని మండిపడ్డారు. అలాంటి వారు ఇవాళ తెలంగాణ తల్లి గురించి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఆ గాడిదలకు బుద్ధి లేదు.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టి చూడండి బిడ్డా.. ఎవడు వస్తాడో రండి.. నేను చూస్తా. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా నేను ప్రతిజ్ఞ చేస్తున్నా. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దేశం అబ్బురపడే రీతిలో మేం ప్రతిష్ఠ చేస్తాం. డిసెంబర్9న తెలంగాణ ప్రకటన వచ్చిన రోజుకు గుర్తుగా సచివాలయంలో ప్రతిష్టామని అన్నారు. అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయులకి విలువ ఇవ్వని సన్నాసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. కేసీఆర్, ఆయన కొడుకు కెటిఆర్ తెగించి దోచుకున్నారు. ఆ కాలకేయ ముఠా, మిడతల దండు నుంచి తెలంగాణను కాపాడుకుందాం అని రేవంత్ సంచలనంగా విమర్శలు చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు లక్ష్యంగా రేవంత్ రెడ్డి తీవ్రంగా, ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ట్విటర్ పిట్ట అయిన కేటీఆర్ కు కంప్యూటర్ తెచ్చిందే రాజీవ్ గాంధీ కదా. లేకపోతే గుంటూరులో ఇడ్లీ, వడ అమ్ముకునే వాడు. కేటీఆర్ ఐటీ శాఖ మంత్రి అయ్యాడు అంటే అది రాజీవ్‌గాంధీ చలవే. పదవులు, ప్రాణత్యాగం అంటే గాంధీ కుటుంబం మాత్రమే గుర్తుకు వస్తుంది. కేటీఆర్ అయ్య ముఖ్యమంత్రి.. కేసీఆర్ కొడుకు మంత్రి.. అల్లుడు హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రి, ఒకరు రాజ్యసభ, మరొకరు ఎమ్మెల్సీ. ఇలా కటుఉంబ పాలన చేసిన వారు గాంధీ కుటుంబ పాలన గురించా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రాజీవ్ గాంధీ తెచ్చిన కంప్యూటర్ పరిజ్ఞానం తోనే అమెరికా వెళ్లి జాబ్ చేశావు.. ఐటీ మంత్రి అయ్యావ్, లేకపోతే కేటీఆర్ మంత్రి దరిద్రం ఉండేది కాదు అని విమర్శించారు. లేకపోతే గుంటూరులో చాయ్, టిఫిన్స్ అమ్ముకుంటూ ఉండేవాడివి.. సిద్దిపేటలో ఛాయ్ అమ్ముకుంటూ ఉండేటోడివి అంటూ ఎద్దేవా చేశారు. ఎంత బలుపు మాటలు.. అధికారం పోయిన మదం తగ్గలేదని కేటీఆర్ పై ధ్వజమెత్తారు. త్యాగాలు అంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ కుటుంబాలవేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గాడిదలకు ఏం తెలుసు గంధపు చెక్కల వాసన అని దుయ్యబట్టారు. మీ ఫామ్ హౌజ్‌లలో జిలలెళ్లు మొలిపిస్తానని చురకలు అంటించారు. రాజీవ్ గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెబుతున్నా.. వెయ్యి ఎకరాల్లో తండ్రి ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడు.. కొడుకు వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌజ్ కట్టించుకున్నాడని అన్నారు. సొంత విగ్రహం పెట్టుకునేందుకు సెక్రటేరియట్ ముందు స్థలాన్ని పెట్టుకున్నాడు అని తెలిపారు. 'ఎవడొస్తాడో రండిరా.. టైమ్ చెప్పండి.. ఎవడు వస్తాడో చూస్తా.. తెలంగాణ ఇచ్చింది మేము.. తెలంగాణ తెచ్చింది మేము? సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేది మేము..' అని అన్నారు. బీఆర్ఎస్ ఏర్పాటుకు స్థలాన్ని ఇచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే కేసీఆర్ కుటుంబం ఒక్కరు కూడా హాజరు కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌కు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్మెంట్ జరుగుతుంది.. అర్థం కావడానికి కొంత సమయం పడుతుందని విమర్శించారు. కాలకేయ ముఠా గ్రామాల మీద పడుతుంది.. కొంతమంది మిడతల దండును మన ప్రజల మీదకు ఉసి గొల్పుతున్నరు.. కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మిడతల దండును తరిమికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజల కోసమే రాజీవ్ గాంధీ ప్రధాని పదవి చేపట్టారని, ప్రజలకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన నేత రాజీవ్ గాంధీ. 72,73వ రాజ్యాంగ సవరణ ద్వారా నేరుగా గ్రామాలకు నిధులు కేటాయించారు. ఆడబిడ్డలకు రాజ్యాధికారం ఇచ్చారు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేశారు త్యాగం అంటే ఏంటో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తనపై ఉంది. రూ.వేల కోట్ల సంపదను దేశం కోసం త్యాగం చేసిన నాయకుడు, స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తి, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచిన నేత నెహ్రూ. ఆయన కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ ఆయన పనితనానికి సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయి. నెహ్రూ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ బాధ్యతా తీసుకోలేదు. కొందరు మాత్రం తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని మంత్రి పదువులు పొందుతున్నారు. బ్యాంకులను ప్రభుత్వపరం చేసి పేదలకు ఇందిరా గాంధీ మంచి చేశారు. లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి పెట్టింది ఇందిరా గాంధీ కాదా? దేశంలో రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా?‘అని అన్నారు. రాజీవ్ గాంధీ తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏ పదవీ తీసుకోలేదు. పదవి త్యాగం అంటే వాళ్లవి. తెలంగాణ బిడ్డ పీవీని ప్రధానిని చేసింది సోనియా గాంధీ కాదా?గాంధీ కుటుంబం గురించి కేసీఆర్ కుటుంబానికి తెలుసా? అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామనుకున్నారా?గత పాలకులు సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెడదామనుకున్నారట. పదేళ్లలో ఎందుకు పెట్టలేదు?‘అని సీఎం ప్రశ్నించారు. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ,దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆగస్ట్ 20న రాజీవ్‌గాంధీ జయంతి రోజున సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో విగ్రహాన్ని ఆవిష్కరింప జేయాలని ప్రభుత్వం భావించింది. కానీ.. కొన్ని కారణాల వల్ల వాయిదా పడిరది. సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆ స్థలంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత ప్రభుత్వం భావించింది. అయితే, తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సింది సెక్రటేరియెట్ బయట కాదని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. సచివాలయం లోపల ప్రధాన ద్వారం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఇటీవలి భూమి పూజ కూడా చేశారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ప్రకటించారు. ఒకవైపు దేశానికి ప్రధానులుగా పనిచేసిన ఇందిరా గాంధీ, పీవీ విగ్రహాలు వరుసగా ఉండటంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అటు అమరవీరుల చిహ్నం, సెక్రటేరియెట్ మధ్యలో ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# అంతావాళ్లే ఆపేదెవరు?

**కాగజ్ నగర్ సెప్టెంబరు 16(నినాదం):** ఆసిఫాబాద్ జిల్లామీదుగా నిత్యం జరుగుతున్న గోవుల అక్రమ రవాణా ఆగటంలేదు. పట్టుబడ్డ కొన్ని గంటల వ్యవధిలోనే ఆదివారం రాత్రి మరో నాలుగు వాహనాలు దొరికాయి.విశ్వహిందు, భజరంగ్ దళ్ సభ్యుల సమాచారంతో పశువుల వాహనాలను స్వాధీనపర్చుకుని పోలీసులు ఎన్నిసార్లు కేసులు విధించినా పశువులమాఫియా తగ్గేదేలేదన్నట్లుగా వ్యవహరిస్తోంది. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తమ రవాణా మాత్రం ఆపేదేలేదని ప్రత్యక్షంగానే ప్రభుత్వయంత్రాంగానికి సవాలు విసురుతున్నారు.

### అంతా ఆ ఒక్కడే..

జిల్లాలోని గోయగాంకు చెందిన ఒకే ఒక వ్యక్తి ఓ ఎస్సై సాయంతో ఇంత జీవ విధ్వంసం సృష్టిస్తున్నట్లు జిల్లామొత్తం కోడైకూస్తోంది. మహారాష్ట్ర గడ్చాందూర్ కు చెందిన ఖురేషీ, వాంకిడికి చెందిన బినామీ చిట్టీ నిర్వాహకులు, అహ్మద్ నేతృత్వంలోని వాహనయజమానులు,బినామీ చిట్టీ నిర్వాహకులు మొత్తం 8 మంది టీం కౌటాల వైపు దందాను మెయిటైన్ చేస్తారు. కాగా నిత్యం పట్రోలింగ్ తో వాహనాలు పాసింగ్ చేసే కాగజ్ నగర్ కు చెందిన ఓ ఇద్దరు వ్యక్తులు, పశువుల లోకల్ సప్లై చేసే సాధిక్,షాదుల్, అజీం లు పక్క రాష్ట్రాలనుండి కమీషన్ ప్రాతిపదికన జీవాలను తెప్పించి హైదరాబాద్ కు తరలిస్తారు. పై గ్యాంగ్ మొత్తానికీ నాయకత్వం వహించేది గోయగాం దానే.కనుక ఆ ఒక్కడిని నియంత్రిస్తే ఈ గోవుల అక్రమ రవాణాకు పూర్తిగా ఫుల్ స్టాప్ పడుతుందని పలువురు స్పష్టం చేస్తున్నారు. కానీ ఇంత పెద్ద పోలీసు వ్యవస్థ ఉండి ఒక్కడి ఆగడాలకు అడ్డుకట్టవేయలేకపోవటం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

**ఆపాల్సిన వారే అండగా నిలుస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ ఆరోపణ.**

యధేచ్చగా అక్రమ గోవుల రవాణా కొనసాగుతున్నా.. ఇటు ప్రభుత్వం అటు అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదని విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆరోపించారు.ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్ర నుండి హైదరాబాద్ కు దయనీయంగా గోమాతలను అక్రమంగా తరలిస్తున్న ఒక లారీ,మూడు ఐచర్ వ్యానులను ఆదివారం రాత్రి సిర్పూర్ టి మండల కేంద్రమంలో భజరంగ్ దళ్, కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారని, స్పందించిన సిర్పూర్ ఎస్ఐ కమలాకర్ అట్టి వాహనాలను అదుపులోకి తీసుకుని వేంపల్లిలోని ఓ మిల్లులో వాటిని దించడం జరిగిందన్నారు. అందులో 65 మూగజీవాలు ఒకదానికొకటి కుక్కిపడేసినట్టు గుర్తించామని అడ్వకేట్ విజయ్ కుమార్, శివ గౌడ్ లు ఈ సందర్భంగా వివరించారు.ఈ అక్రమ గో రవాణ చేయిస్తున్న దళారీల వివరాలు తెలిసినప్పటికీ పోలీస్ వ్యవస్థ ఎటువంటి చర్యలు తీసుకోవడం ధారుణమని అన్నారు. పశువులు, గోవుల అక్రమ రవాణాలో ఎటువంటి రూల్స్ రెగ్యులేషన్స్ పాటించడం లేదని,. ఇన్ని చెక్ పోస్టులు దాటుకుంటూ పశువులను తరలించడం ఎలా..సాధ్యం అని ప్రశ్నించారు.పశువుల అక్రమ రవాణాలో ఎవరెవరి చేతులు తడుపుకుంటూ పోతున్నారో తేల్చాలని డిమాండ్ చేశారు. మూగజీవాలు మాట్లాడలేవనే ఈ అరాచకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు వాహనాలలో ఒక్క పశువు మంది చెందిందని అన్నారు. ప్రభుత్వం..పోలీసు అధికారలు ఈ దుశ్చర్యలకు అడ్డుకట్ట వేయాలని,వాహన ఓనర్లను పిలిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ,లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు హైకోర్టు అడ్వకేట్ వద్దేపల్లి విజయ్, బిజెపి జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, దుర్గం ప్రశాంత్, కొనర్కర్ సాయి, అంగల సన్నీ రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఆ రక్షకుడెవరు..?

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రాల నుండి పశువులను తీసుకువచ్చి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి నిజామాబాద్, హైదరాబాద్ లోని పశువుల కబేళాలలకు తరలిస్తున్నారు . ఈ అక్రమ రవాణా కోట్ల రూపాయల వ్యాపారం కావడంతో కోట్లాది రూపాయలు ఈ దందాలో చేతులు మారడంతో ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న అధికారులు, రక్షణ కల్పించాల్సిన వారే ఇందులో పాత్రధారులుగా మారి అక్రమ రవాణాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ అక్రమ దందాని కొనసాగిస్తున్న వారు ఆయా ప్రాంతాలలో పనిచేస్తున్న అధికారులను నయానో భయానో తమ దారికి అడ్డు రాకుండా మచ్చిక చేసుకొని లక్షల రూపాయల మామూళ్లు చెల్లిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నినాదం దినపత్రిక కథనాలతో విచారణ ప్రారంభించిన ఇంటలిజెన్స్ వర్గాలు, విస్తు పోయే నిజాలు బహిర్గతం కావడంతో అక్రమ రవాణాపై పూర్తి నివేదికలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు సమాచారం. కాసులకు కక్కుర్తి పడ్డ కొందరు అధికారులు అక్రమ రవాణాకు సహకరించడంతో ప్రస్తుతం వారిపై విచారణ కొనసాగుతుండడంతో తీవ్ర అసహనానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. పశువుల అక్రమ రవాణా బహిరంగ రహస్యమే అయినప్పటికీ పిల్లి మెడలో గంట కట్టేది ఎవరని ఉన్నతాధికారులు సైతం నిమ్మకుండిపోయినట్లు తెలుస్తోంది. నినాదం దినపత్రిక పూర్తి వివరాలతో పశువుల అక్రమ రవాణా పై కథనాలు ప్రచురించి, వాస్తవాలను బహిర్గతం చేసింది. ఇందులో నేరుగా అక్రమ రవాణా దారులతో సంబంధాలు పెట్టుకొని వాటాదారునిగా అవతారం ఎత్తి సహకరిస్తున్న అధికారి వాంకిడిలో పనిచేస్తున్న సమయంలోనే బీజం పడినట్లు తెలుస్తోంది. రక్షించాల్సిన అధికారులే, అక్రమ రవాణా దారులకు సహకరించడంతో వారి అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నది. పశువుల అక్రమ రవాణా పై హిందూ వాహిని, బజరంగ్ దళ్ లాంటి సంఘాలు, వివిధ వర్గాల నుండి తీవ్ర ఒత్తిడి రావడంతో అప్పుడప్పుడు మచ్చుకు కొన్ని వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు లేకపోవడంతో వారు తిరిగి మళ్లీ అదే దందా ను కొనసాగిస్తున్నారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించడంలో జిల్లా అధికారులు విఫలమవుతున్నారని పలు సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

# సామాన్యుడికి కూర‘గాయాలు’

**మొదటిపేజీ తరువాయి**

భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల పంట నష్టపోవడంతో కూరగాయల దిగుబడి తగ్గింది. దీంతో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయి. వర్షాకాలం సీజన్‌లో అందుబాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరల ధరలు.. భారీ వర్షాల కారణంగా అమాంతం పెరిగిపోయాయి. ముందుముందు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా కూరగాయల సాగు దెబ్బ గణనీయంగా తిన్నది. చాలాచోట్ల కూరగాయల తోటలు వరదల్లో మునిగిపోయాయి. మరికొన్ని చోట్ల వరదలకు కొట్టుకుపోయాయి. గడిచిన 15 రోజులుగా బహిరంగ మార్కెట్‌లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం వరకు పెరిగాయి. దీంతో పేద, గిరిజన, మధ్యతరగతి కుటుంబాలు ఇలా ఎవరైనా సరే కూరగాయలు కొని తినలేమంటున్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన మార్పుల కారణంగా కూరగాయల ఉత్పత్తి తగ్గడంతో కూరగాయల ధరలు గణనీయంగా పెరిగాయి. దీనికి తోడు వంటనూనెలు, పప్పుల ధరలు కూడా పెరగడంతో ఇక సామాన్యుడి పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

*** కూరలు కుత కుత..!**

పచ్చిమిర్చి రూ. 80కి చేరి ‘ఘాటు’ తో ఎగిరెగిరి పడుతోంది. ఇక కాకరకాయ రూ. 60తో కొరకొర చూపులు విసురుతుంటే, బీర ఇంచుమించు కత్తులు ‘నూరు’ తోంది. ‘‘బీట్రూటు,, అబ్బో క్యా ‘రేటూ,? అంటూ ముందుకు కదిలితే, ఆకు కూరల ధరలు ‘చుక్క’లు చూపిస్తున్నవి. ఏ మాత్రం కనికరం చూపని తీరు, సామాన్యుడితో కంటతడి పెట్టిస్తోంది. గ్రామీణ, పల్లె ప్రాంతాల్లో కూరగాయల ధరలు కనీవినీ ఎరగని రీతిలో పెరిగాయి. ఒక రకంగా చూస్తే ఆల్ టైం రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గతేడాదితో పోలిస్తే అన్ని రకాల కూరగాయలు మూడు నుంచి ఐదింతలయ్యాయి.

*** ఆకుకూరలదీ అదే పరిస్థితి..!**

ఆకుకూరల ధరలు కూడా ఆమాంతం చుక్కలు చూపిస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు కిలో రూపాయలు 20 ఉన్న తోటకూర ఇప్పుడు రూ. 40 కి చేరింది. కిలో రూ. 30 ఉన్న చుక్కకూర 50కి, పాలకూర రూ. 50 కి చేరింది. దీంతో సామాన్య ప్రజలు, కూలీలు కారం ముద్దతోనే సరిపుచ్చుకుంటున్నారు. కూరగాయలు దిగుబడి తగ్గడంతో పాటు అరకొర సరఫరా అవుతుండడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు.

*** ఏదైనా కేజీ 60 పైనే..!**

గడిచిన పక్షం రోజులుగా కూరగాయల ధరలు భారీగా పెరగడంతో ఏది ముట్టుకున్నా కేజీ రూ. 80పైనే పలుకుతోంది. కిలో ఉల్లిగడ్డ రూ. 60 పలుకుతుండగా దీంతో పాటు ఉపయోగించే పచ్చిమిర్చి రేటు కేజీ రూ. 80 పలుకుతోంది. బీన్స్, అలసంద ధర సైతం రూ. 100 కు చేరింది. వారం కింద రూ. 30కి కిలో ఉన్న టమాట పట్టణ ప్రాంతాల్లోని ప్రధాన మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని వారసంతల్లో ఏకంగా రూ. 40కి చేరింది. కాకర రూ. 40 నుంచి రూ. 60కి, బీట్ రూట్ రూ. 50 నుంచి రూ. 100కి చేరుకున్నాయి. వంకాయ రూ. 60, గోరుచిక్కుడు రూ. 60, దొండకాయ, బెండకాయ, క్యాబేజీ రూ. 60కిలో పలుకుతోంది. కీరదోస రూ. 50లకు చేరాయి. గత నెలతో పోలిస్తే ఇవి మూడు నుంచి నాలుగింతల రేట్లు పెరిగాయి.



*** ఆకాశాన్నంటిన వంటనూనె, పప్పు ధరలు..!**

దసరా, దీపావళి పండగల సీజన్ వస్తున్న వేళ సామాన్యుల నెత్తిన మరో భారం పడింది. కేంద్ర ప్రభుత్వం వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని భారీగా పెంచడంతో వంట నూనెల ధర పెరిగింది. ముడి పామాయిల్, సోయాబిన్, సన్‌ఫ్లవర్ నూనెలపై సుంకాన్ని 20 శాతానికి పెంచారు. రిఫైన్డ్ పామాయిల్, సోయాబిన్, సన్‌ఫ్లవర్ నూనెపై దిగుమతి సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5శాతానికి పెంచారు. దీంతో మార్కెట్లలో వంటనూనె ధరలు పెరిగాయి. గత రెండు రోజుల నుంచి మార్కెట్‌లో వ్యాపారులు ఒక్కో లీటర్ ప్యాకెట్‌పై రూ. 10 నుంచి రూ. 15 వరకు ధరలు పెంచి అమ్ముతున్నారు. దీనికి తోడు కందిపప్పు ధర అమాంతం కిలో రూ. 200లు పలుకుతోంది.

# దిగ్గజ తెలుగు నేతకు ఇచ్చే మర్యాద ఇదేనా ?

రాజకీయాలు పూర్తి స్వార్థంగా మారిపోయిన రోజులివి. వ్యక్తులకు, వారి త్యాగాలకు గుర్తింపు లేని రోజులివి. రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల నేతల గొప్పతనాన్ని గుర్తించని కాలమిది. మహామహుల విషయంలో మనం ఎందుకంత నిర్లక్ష్యంగా ఉంటున్నామో అర్థం కావడం లేదు. ఇలాంటి రాజకీయ పార్టీల నేతలను చూస్తేనే...అసహ్యం వేస్తోంది. తోటి మనుషులకు కనీసం మర్యాద ఇవ్వని కాలంలో ఉన్నాం. తాజాగా కమ్యూనిస్ట్ దిగ్గజ నేత సీతారాం ఏచూరి చనిపోతే ఇలాంటి పరిస్థితినే చూశాం. ఇతర రాష్ట్రాల్లో ఇలా జరిగివుంటే మనకు పెద్దగా ఇబ్బంది లేదా, పట్టింపు అవసరం లేదు. కానీ తెలుగు ముద్దుబిడ్డ, కమ్యూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి మరణిస్తే తెలుగువారంతా వచ్చి..కన్నీరు కారుస్తారని అనుకున్నాం. ఓ జాతీయ పార్టీకి అగ్రనేతగా ఎదిగిన మన నేతను మనమే విస్మరించామా అన్న బాధ కలుగుతోంది. కేవలం సంతాప ప్రకటనలు విడుదల చేసిన నేతలు చేతులు ముడుచుకుని కూర్చున్నారు. కనీసం ఢిల్లీ వెళ్లి నివాళి అర్పించా లన్న పట్టింపు ఏలకుండా పోయింది. లేదా ఏచూరి భౌతిక కాయం హైదరాబాద్ లేదా విజయవాడకు తెప్పించి ఘనంగా నివాళి అర్పించి ఉన్నా మన గౌరవం ఇనుమడిరచేది. కానీ అలాకూడా జరగలేదు. యూపిలో ములాయం సింగ్ మరణిస్తే లక్నోదాకా వెళ్లి నివాళులు అర్పించిన నేతలు సీతారాం ఏచూరి విషయంలో మాత్రం తీరని ద్రోహం చేశారనే చెప్పాలి. రాజకీయాలు వేరు. పార్టీలు వేరు. సిద్ధాంతాలు వేరు. పోరాటాలు వేరు. కానీ మనావత్వం అన్నది ఒకటి ఉందని గుర్తించడం లేదు. మనిషిగా ఏచూరి మహోన్నతుడు. అహరహం దేశం కోసం తపించిన వ్యక్తి. తన జీవితాంతం ఈ దేశం కోసం పరితపించిన మహానుభావుడు. వైద్య విద్యా బోధన కోసం తన దేహాన్ని దానం చేసి మరణానంతరం కూడా ప్రజా సేవలో పరితపించిన చిరస్మరణీయ స్ఫూర్తిదాయక నేతగా ఏచూరి నిలిచారని అని కొనియాడారు. నిజానికి దేశంలోనే గొప్ప నాయకుడిగా ఎదిగిన ఏచూరి. ఏచూరి మరణం ఒక రాజకీయ రంగానికే కాకుండా దేశ మేధో రంగానికే తీరని లోటు. ఆయన 72 ఏళ్లకే కాలధర్మం చెందడం వల్ల దేశంలోని కార్మిక, కర్షక రంగానికి తీరని లోటు. భావి తరాలకు గొప్ప స్ఫూర్తి ప్రదాత ఏచూరి. ఏచూరి లాంటి అతి కొద్దిమంది మాత్రమే తమ జీవితాలను సర్వం ప్రజల కోసమే త్యాగం చేస్తారని నిరూపించారు. మానవేతిహాసంలోని అన్నిరకాల శాస్త్రాలు, ధర్మాలు పరోపకారార్థం పాటుపడమని బోధిస్తున్నాయి. 'పరోపకారార్థం ఇదం శరీరం' అన్నారు. మనిషి మరణానంతరం అవయవ దానం నేటికాలంలో విశిష్టమైనది. ఒక వ్యక్తి అవయవ దానంతో 8 మందికి ప్రాణదానం చెయ్యొచ్చు. ఇచ్చిన మాట కోసం శిబి చక్రవర్తి తన శరీరాన్నే ఫణంగా పెట్టినట్లు పురాణాల్లో కథ. అలాగే ఓ పరమార్థం కోసం దధీచి తన వెన్నుముకనే అర్పించారు. అలాగే ఏచూరి కూడా వైద్య పరిశోధనల కోసం తన భౌతిక కాయాన్ని అప్పగించి చరితార్థుడు అయ్యారు. మరణానంతరం అయినా తమ శరీరంలోని అవయవాలను దానం చేయడం ద్వారా కొందరికైనా పునర్జన్మ ప్రసాదించవచ్చు. అవయవదానం అంటే మరణాన్ని గెలవడం. శరీర దానం అంటే? ఆ మరణాన్ని జయించడానికి అవసర మైన పరిశోధకులకు విజ్ఞానాన్ని ప్రసాదించడం. మొత్తం శరీరాన్నే వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం దానం చేయడం మరీ ఉత్తమం. అలా ఎంతమంది చేస్తున్నారు. జ్యోతిబసు దగ్గర నుంచి సీతారాం ఏచూరి వరకూ ఎందరో కమ్యూనిస్టులు మరణానంతరం తమ దేహాలను పరిశోధనలకు దానం చేశారు. ప్రజా పోరాటాల్లో బతుకుతూ,ప్రజాసేవ కోసం జీవితాలను త్యాగం చేసే మహానుభావులు చివరకు మరణానంతరం తమ దేహాన్ని సైతం ప్రజాసేవకే అంకితం చేస్తారు. ఇకపోతే సీతారామ్ సిద్ధాంతం వేరు కావచ్చు..ఆయన బాట వేరు కావచ్చు. కానీ నిస్వార్థ రాజకీయ వేత్త. అన్నింటికి మించి మన తెలుగువాడుగా..మానవతా విలువల ను అణువణువునా పుణికి పుచ్చుకున్న మహోన్నతుడు. అయినా మనకు సోయిలేకుండా పోయింది. ఆయన మరణాన్ని పెద్దగా లెక్కలోకి తీసుకోలేదు. తెలంగాణలో ఆయన చనిపోయిన రోజే ఇద్దరు ఎమ్మెల్యేల తన్నులాట పంచాయితీతో టీవీలు, ప్రసార మాధ్యమాలన్నీ ఆ వార్తలకే ప్రాధాన్యం ఇచ్చాయి. కనీసం అక్కడ ఓ మహానేత నిష్క్రమణ జరిగిందన్న జ్ఞానం రాజకీయ పార్టీలకు కూడా లేదు. తమ స్వార్థం కోసం వీరు వీధిన పడ్డారు. ఆ పార్టీల అధినేతలు కూడా వారిని పిలిచి మందలించాల్సింది పోయి..మిన్నకున్నారు. ఎపిలో కూడా ఇదే పరిస్థితి కనిపించింది. కేవలం సంతాప ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఒక్క చంద్రబాబు మాత్రం మరునాడు ఢిల్లీ వెళ్లి ఏచూరి భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులు ఎవరు కూడా పెద్దగా నివాళి అర్పించిన దాఖలాలు లేవు. బిజెపికి సిద్ధాంతపరమైన విభేదాలు ఉండవచ్చు. కానీ తోటి పార్లమెంటేరియన్, ఓ పార్టీ అగ్రనేత చనిపోతే వెళ్లి నివాళి అర్పించాలన్న సంస్కారం చూపించలేక పోయారు. ఇకపోతే ఢిల్లీలో కమ్యూనిస్టు యోధుడుసీతారాం ఏచూరికి పరిమిత సంఖ్యలోనే నేతలు నివాళులర్పించారు. కమ్యూనిస్ట్ నేతులు, కొందరు విదేశీ కమ్యూనిస్ట్ ప్రముఖులు కూడా వచ్చి నివాళి అర్పించారు. కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు సోనియా, చిదంబరం, జైరామ్ రమేశ్ వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఏచూరికి నివాళులర్పించారు. జీవితాంతం ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు ఏచూరి అని జోహార్లు అర్పించారు. సీతారాం ఏచూరిని మనం విస్మరించినా చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. ఆయన గౌరవం మనలను స్పృశిస్తూనే ఉంటుంది. తెలుగు వారు విస్మరించినా ఆయన ఖ్యాతికి వచ్చిన నష్టమేమీ లేదు.

## భూముల్లో నిస్సారం

# పంటల్లో పోషకాలు తగ్గుముఖం..



**మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హరిత విప్లవం మూలంగా ఏడున్నర దశాబ్దాల కాలంలో వ్యవసాయ(సేద్య)రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. వివిధ పంటల్లో నూతన వంగడాలరాకతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. ఆకలి మంటల్లో అలమటించిన భారతావని తల రాతను మార్చేసింది. 1961లో,దేశంలో 72.3 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయితే, 2022-23 వచ్చేసరికి అది 329.69 మిలియన్ టన్నులకు ఎగ బాకింది.**

అధిక దిగుబడలు ఇచ్చే వంగడాలు రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగంతో ఆహార ఉత్పత్తుల దిగుబడులు పెరగసాగాయి.అధిక దిగుబడి సాధించడానికి నేల ఆరోగ్యం అత్యంత కీలకం. కానీ అదే సమయంలో రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడడం కారణంగా భూసారం నాశనం మవుతుంది. వ్యవసాయ భూముల్లోసేంద్రీయ కర్బనం కనీసం2.5 శాతం మేరకు ఉండాలి. కానీ దేశంలో అది 0.5 శాతం కన్నా తక్కువకే పరిమితం అయినట్లు అంచనా. దీంతో పంటల్లో పోషకాల శాతం క్షినణించిపోతుంది. ఆహార పదార్థాల్లో రసాయన అవశేషాలు అధిక మవుతున్నాయి.పంటల దిగుబడులు వృద్ధి కోసం విచ్చలవిడిగా వాడుతున్న పురుగు మందుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 2లక్షల మంది మరణిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి గతంలో హెచ్చరించింది. క్యాన్సర్లు, అల్జీమర్స్,పార్కిన్ సన్స్ వంటి వ్యాధులు వ్యాప్తికి రసాయన క్రిమి సంహారకాలు కారణం అవుతున్నాయి. కేంద్ర లెక్కల ప్రకారం,2021–23లో దేశంలో1.27లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను పొలాల్లో చల్లారు. 2021–24 మధ్య 1.68 లక్షల మెట్రిక్ టన్నుల రసాయన పురుగు మందులను పంటలపై పిచికారీ చేశారు. నేల సత్తువను, జన ఆరోగ్యాన్ని హరిస్తున్న వీటి వినియోగాన్ని కట్టడి చేయకపోతే భవిష్యత్తు సమాజం ప్రమాదంలో పడుతుంది.కాబట్టి కట్టడి చేయాల్సిన బాధ్యతప్రభుత్వాలపైనే ఉంది.పర్యావరణానికి హాని చేస్తున్న రసాయన ఎరువులు, కలుపు మందులను విపరీతంగా వినియోగిస్తున్నారు.ఫలితంగా పొలాలు కాలుష్యానికి గురై ఉప్పు,చౌడు వంటి సమస్యాత్మక భూములుగా మారుతున్నాయి.

సాధారణంగా అవసరానికి మించిన యూరియా, కాంప్లెక్స్ వాడటం వల్ల భూముల్లో బాస్వరం నిల్వలు అధికమవుతున్నాయి. భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. దీంతో సూక్ష్మ పోషకమైన జింకు అందుబాటు తగ్గిపోతుంది. ఇలా అధిక దిగుబడుల కోసం చాలా మంది రైతులు ఇబ్బడిముబ్బడిగా రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో పొలాల్లో అంతకంతకు నిస్సారమై పోతున్నాయి. ఇలా వ్యవసాయ సేద్యంలో వచ్చిన విపత్కర పరిణామాలను అధిగమించడానికి దేశవ్యాప్తంగా భూసార పరీక్షలను విరివిగా చేపట్టి పంట భూములు సంరక్షించుకోవడం ప్రస్తుత తక్షణవసరం.ఆదే వేళ ప్రధాన ఆహార ధాన్యాల్లో పోషక విలువ పడిపోతున్నాయి.ముఖ్యంగా వరి, గోధుమ పంటల్లో జింక్, ఐరన్ వంటి పోషకాలు తగ్గిపోయినాయి.అదే సమయంలో వరిలో ప్రమాదకరమైన ఆర్సెనిక్ పరిమాణాలు అధికమైనట్లు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. కూరగాయలు, పండ్లలోను ప్రాణాంతక పురుగుమందుల అవశేషాలు తరచూ బయటపడుతున్నాయి. సాగులో రసాయనాల వాడకంతో ప్రజారోగ్యం దెబ్బ తినడంతో పాటు, నేల చౌడు బారి పోతుంది. దిద్దుబాటులో భాగంగా సేంద్రియ వ్యవసాయాన్ని విరివిగా ప్రోత్సహించాలి.

మన తెలంగాణ రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం ఏడాదికి ఏడాది భారీగా పెరుగుతుంది.నిరుడు 44 లక్షల టన్నులు.. ఈ ఏడాది 47 లక్షల టన్నులు రాష్ట్రంలో పంటలకు రసాయన ఎరువులు, పురుగు మందుల విరివిగా వినియోగిస్తున్నారు. రసాయన ఎరువులు వాడకని తగ్గించాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్న రైతులు మాత్రం వాటికి మొగ్గు చూపడం లేదు. అన్నదాతలను అవగాహన పరచాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ ,ప్రభుత్వం పైనే ఉంది. అంతే కాదు జాతీయ సగటు కంటే ఎక్కువ మన రాష్ట్రంలోనే వాడుచున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎకరా పంటకు సగటున 78.4 కిలోల ఎరువులు వినియోగిస్తుండగా, దేశంలో 51.2 కిలోలుగా ఉంది.తెలంగాణల మాత్రం దాదాపు 130 కిలోల వాడుతున్నారు. రాష్ట్రంలో 2014–15లో 15.12 లక్షల టన్నులుగా ఉన్న సరఫరా...2024–25 నాటికి 47.18 లక్షల టన్నులకు పెరిగింది. వరికి ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషి ఎరువులను 4:2:1 నిష్పత్తిలో వాడాల్సి ఉండగా,9:5 :2 7 :1 నిష్పత్తిలో ఆడుతున్నారని తెలుస్తుంది. రైతులు ప్రతి వ్యవసాయ సీజన్లో విత్తనాల కంటే ముందు ఎరువులను కొనుగోలు చేసి నిలువ చేస్తున్నారు. ఏపుగా పెరగాలని ఆశతో రసాయనాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలం,వ్యవసాయ శాఖ ఆధ్యయనంలో తేలింది. యూరియా వేస్తే వరి ఏపుగా పెరిగి అధిక దిగుబడి వస్తుందనే అపోహ రైతుల్లో బాగా ఉంది.అందుకని వినియోగం చాలా పెరిగిపోతుంది. యూరియా 2015–16 లో 12.53 లక్షల టన్నుల యూరియా వినియోగమవ్వగా.. ఈ ఏడాది 21లక్షల టన్నులు ఉంటుందని భావిస్తున్నారు. ★రాష్ట్రంలో ఎరువుల వినియోగం పెరుగుదల ఇలా★..( లక్షల టన్నుల్లో) 2014–15లో, 15.12లక్షల టన్నులు.. 2015–16 లో 20.30/ 16–17లో 24.90/ 17–18లో 26.82 /18–19లో,28.96/ 19–20లో, 35.54/ 20–21లో, 36.87/ 21–22లో 37.06/ 22–23లో, 41.22/ 23–24లో 45.39/ 24–25లో 47.18/లక్షల టన్నుల్లో.. ఇలా పంటలన్నీ రసాయన ఎరువుల మయమై అటు భూసారాన్ని ఇటు మానవా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని హాని చేస్తున్న వేళ ప్రభుత్వాలు స్పందించి దేశంలో ,రాష్ట్రాలలో రసాయన ఎరువుల సగటు వాడకాన్ని నియంత్రిస్తూ ,రసాయన ఎదవులకు బదులు తొలకరి వానలు కురవగానే పొలంలో పిల్లి పెసర ,జీలుగు, జనుము లాంటివి పెంచి దున్నితే భూమికి అవసరమైన నత్రజని అందుతుంది.యూరియా వాడకాన్ని తగ్గించవచ్చు. దీనికి అనుగుణంగా ప్రభుత్వా భూసార పరీక్షా కేంద్రాలను విరివిగా ఏర్పరిచి రైతు కమతాలను భూసార పరీక్షలు నిర్వహించాలి,



భూమిలో ఉన్న పోషక లోపాలకు అనుగుణంగా శాస్త్రవేత్తల సూచనల మేరకు రసాయన, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలను పండించేలా రైతులను చైతన్య పరచాలి. వ్యవసాయ సేద్యంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను శాస్త్రవేత్తల సూచన మేరకు ఉపయోగిస్తూ భూసారాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలి. పోషక విలువలు సమపాళ్ళలో ఉన్న ఆహారత్పత్తులను పండించాలి. లేదంటే? తను "కూర్చున్న కొమ్మను తనే నరుక్కున్నట్లు" అవుతుంది. ఇది రాత్రికి రాత్రే వచ్చిన ప్రమాదం కాదు. అట్లని రాత్రికి రాత్రే పరిష్కారం కాదు. నిర్లక్ష్యం వీడి తగు జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పొంచి ఉన్న ప్రాణాంతక ప్రమాదంలోంచి భావితరం బయట పడుతుందిని గమనించండి..



**మేకిరి దామోదర్,**
**సోషల్ అనలిస్ట్, వరంగల్,**
**ఫోన్: 9573666650**

## సెప్టెంబర్17 తెలంగాణ భూమి పుత్రుల


# సాయుధ రైతాంగ పోరు..! ఓ కమ్యూనిస్టు..!

**సిద్దిపేట ప్రతినిధి,**
**సెప్టెంబర్ 16,(నినాదం):**



దొరల గడీల ముందు వంగి వంగి నడుస్తున్న తెలంగాణా మట్టి మనుషుల్ని నిటారుగా నిలబెట్టింది ఎవరు..!? మూతి మీద మీసం మొలిచినా నేరమైన ఈ నేలకు పౌరుషం నేర్పించింది ఎవరు..!? మొద్దుకు కట్టేసిన ఎద్దులా పని చేస్తున్న పాలేర్లకు పోరు పొద్దును పరిచయం చేసింది ఎవరు..!? వెట్టి కుంపటిలో సళ సళ మరుగుతున్న సకల కుల జనుల సంకెళ్లు తెంచి చల్లని వెన్నెలను కురిపించింది ఎవరు..!? "ఎల్లిగాడు సన్ ఆఫ్ పుల్లిగాడు" అంటూ.. దొర కొడుకులు మన తాత ముత్తాలను పిలిచినప్పుడు ఎల్లిగాడిని ఎల్లయ్యను చేసింది ఎవరు..!? పుల్లిగాడిని పుల్లయ్యను చేసింది ఎవరు..!? మన గుడిసె కొప్పులపై ఆత్మ గౌరవ జెండాలు ఎగరేసింది ఎవరు..!? మదమెక్కిన దొరతనం మన బిడ్డల ఆడతనంపై దాడి చేస్తున్నప్పుడు మోదుగుపూల మొనలకు ఆయుధాలను అందించింది ఎవరు..!? కత్తి కొక కండచొప్పున, బలిసిన దొరల కండ కావరాల్ని తెగ నరికింది ఎవరు..!? లక్షల ఎకరాల పల్లె భూస్వామ్యం గోల్కొండ నగర అరాచక నిజాం రాజ్యం ధన మాన ప్రాణాలను ధ్వంసం చేస్తున్న ఖాసీం రజ్వీ ప్రైవేటు సైన్యం తెలంగాణా గుండెల్ని చీల్చుతున్నప్పుడు సకల కుల మత శ్రామికులను ఏకం చేసి రాము రహీముల్ని సాయుధుల్ని చేసింది ఎవరు..! తల్లి తెలంగాణకు విముక్తి కల్పించింది ఎవరు..!?చారెడు నేల కోసం చాకిరీ రద్దు కోసం నాజీలను మించిన నరహంతక నైజామును తరమడం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించింది ఎవరు..!? లక్షల ఎకరాలను ప్రజలకు పంచింది ఎవరు..!? ఎవరు...!? షేక్ బందగీ...!? ఎవరు...!? మగ్దూం మొహియుద్దీన్...!? ఎవరు...!? షోయబుల్లా ఖాన్ ఎవరు...!? ఐలమ్మ...!? కమలమ్మ...!? స్వరాజ్యం...!? ఎవరు...!? రావి... చిర్రావూరి... కొమరయ్య... ఎవరు...!? భీమిరెడ్డి...!? ఎల్లారెడ్డి...!? మంచికంటి...!? దేవులపల్లి...!? ఎవరు...!? ఎవరు...!? ఎవరు...!? తెలంగాణా గుట్టల్లో యేరులై పారి ఎండిన నెత్తుటి చారలను అడుగు.. పల్లెల పొలిమేర్లలో మొలిచిన ఎర్రటి స్థూపాల మొక్కలను అడుగు.. పాత గోడలపై మందుపాతరలై పేలుతున్న నినాదాలను అడుగు.. రచ్చబండ అరుగుల కాడ ఊరి మూల మలుపుల కాడ నిలువెత్తు సాక్ష్యమై ఎగురుతున్న ఎర్రటి జెండాలను అడుగు.. ఎవరు..!? ఎవరు..!? ఎవరు..!? ఇంకెవరు.. ఇంకెవరు.. ఇంకెవరు కమ్యూనిస్టులు.. కమ్యూనిస్టులు.. కమ్యూనిస్టులు.. కమ్యూనిస్టులు.. వీర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధులు మన తెలంగాణా మాగాణాల్లో విరభూసిన ఎర్రటి మందారాలు.. విలీనం, విమోచనం, విద్రోహం.. ఏదేమైనప్పటికీ తెలంగాణ విముక్తికి కారణం కమ్యూనిస్టులే.. సెప్టెంబర్ 17 సందర్భంగా భూమి పుత్రుల పోరాటాన్ని మన బిడ్డలకు చెప్పుకుందాం. తెలంగాణా సాయుధ పోరాట స్వాతంత్ర్య సమరయోధులను మళ్ళొక్కమారు స్మరించుకుందాం.


**-చేపూరి సత్యనారాయణగౌడ్,**
**సీనియర్ జర్నలిస్టు,**
**9705444261**



(ఆధ్యాత్మిక చింతన)

# భవిష్యత్ ప్రణాళిక అవసరమే..!

జీవితంలో ప్రణాళిక అవసరం. ప్రణాళికాబద్ధంగా జీవితాన్ని విభజించుకుని సాగాలి. ఈ క్రమంలో భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలా మందికి ఉండదు. ఎందుకంటే మనం వర్తమానానికి బందీలం. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించే దానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి.సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం` మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పు పెట్టాడు. లంకలో రాక్ష సులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!



# శోభాయాత్రలో సంయమనం పాటించాలి

**- గణేష్ నిమజ్జనం ప్రశాంత నిర్వహణకు పకడ్బందీగా చర్యలు - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్16 ( నినాదం న్యూస్)**
గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని కొంటూరుచెరువు గణేష్ నిమజ్జన ప్రాంతాల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గణనాధుని నవ రాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమ జనం చేయుటకు సోమవారం మధ్యాహ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధలతో సాగనం పుటకు భక్తులు కృషి చేయాలని కలెక్టర్ సూచిం చారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాల న్నారు. మెదక్ పట్టణం కొంటూరు చెరువు వద్ద బారికేడ్లు,(03) క్రేయిన్లను,01 జెసిబి , 10 మంది గజ ఈతగాలను లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువల్లో భారీగా నీరు ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా గజ ఈతగాళ్ళు, ఫైర్‌సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనానికి పోలీసు బందోబస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు, గణేష్ మండల్ నిర్వాహకులు ప్రజలు సహకరించి కలెక్టర్ కోరారు. శోభాయాత్రలో జాగ్రత్తలు, నిమజ్జన సమయంలో భక్తులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి కలెక్టర్ సుదీర్ఘంగా వివరించారు. ఉత్సవ సమితి బాధ్యులు, భక్తులు, పోలీసుల సూచనలు పాటించాలన్నారు.

## ప్రజా సమస్య పరిష్కారానికి నిత్యం కృషి

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కలిశారు. పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, విశ్వకర్మ భగవానుడి జయంతి ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యే ను ఆహ్వానించారు.

## వేలంపాటలో లడ్డూను కైవసం చేసుకున్న నంగునూరు అశోక్ కుమార్ గుప్తా



**జవహర్ నగర్ సెప్టెంబర్ 16:నినాదం న్యూస్,**
దమ్మాయిగూడ లక్ష్మీదేవి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. ఏర్పాటుచేసిన గణనాధునికి ఘనంగా తొమ్మిది రోజులు వేద పండితులచే. భక్తులతో అశేష పూజలందుకున్న గణనాధుని లడ్డూను. 47 వేల రూపాయలకు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం. రేషన్ డీలర్స్ అసోసియేషన్.అధ్యక్షులు. నంగునూరు అశోక్ కుమార్ గుప్తా దంపతులు సకుటుంబ సమేతంగా స్వామివారి లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నవ రాత్రులు. పూజలందుకున్న గణనాధుని లడ్డును కైవసం చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని గణనాధుని కృపా కటాక్షం ప్రజలందరిపై ఉండాలని గణనాధున్ని వేడుకున్నాని పే

## థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన థింక్ గురు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సెంటర్‌ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కన్సల్టెన్సీ సంస్థ ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ఆగం రాజు, కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సతీష్, కాజీపల్లి మాజీ సర్పంచ్ నవీన్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, బాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, యాది రెడ్డి, ఆకుల అశోక్, విద్యా సాగర్, వినోద్ గౌడ్ మరియు నిర్వాహకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్ తప్పనిసరి





**కొడంగల్ సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
వాహనాలకు నంబర్ ప్లేటు తప్పనిసరిగా ఉండాలని కొడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో ఆయన తన సిబ్బంది తో తనిఖీలు కొనసాగించారు. నంబర్ ప్లేట్ లేని పలు వాహనాలను గుర్తించి, వాహన చోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నంబర్ ప్లేట్ ఉండడం వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు, అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు, అనుమానాస్పద వాహనాలు తిరుగుతున్నప్పుడు గుర్తించడానికి సులభతరం అవుతుందని వారు అన్నారు. సైబర్ నేరస్తులు కూడా ఇలాంటి నంబర్ ప్లేట్ వాహనాలలో తిరిగి, సైబర్ నేరాలు, దొంగతనాలు, చేయడం వంటివి జరిగే అవకాశం ఉందని కాబట్టి తప్పనిసరిగా నంబర్ ప్లేట్ అమర్చుకోవాలనీ సూచించారు.నంబర్ ప్లేట్ లేని ఒక వాహనానికి అప్పటికప్పుడు ఒక వ్యక్తి నంబర్ ప్లేట్ చేయించుకుని వచ్చిన ఒక నంబర్ ప్లేట్ ను పోలీసు శివరాములు గౌడ్ వాహనదారులకు చూపిస్తూ, అందరూ కూడా ఇలాగే చేయించుకుని తమ వాహనాలకు అమర్చుకోవాలని అన్నారు.

## ఘనంగా బొజ్జ గణపయ్య శోభాయాత్ర



**కొల్చారం సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో గణనాధుని శోభాయాత్ర సంబరాలు అంబరాన్నంటాయి. గణనాథుని వాహనాల్లో కూర్చోబెట్టి పూలతో ఆ అందంగా ముస్తాబు చేసి ఊరేగింపుగా గ్రామాలలోని వీధుల గుండా వాహనాలలో గణనాధుని త్రిప్పుతు ప్రజలందరికీ గణనాథుని కన్నుల పండుగగా చూసుకుంటూ గణనాథుడిని కనులారా చూసి ధరించే విధంగా కమిటీ సభ్యులు గణనాథులను వీధుల గుండా తీంపారు. గణనాథులను చూస్తున్నప్పుడు ఒకదానికి మించి మరొకటి పూలతో సుందరంగా అలంకరణ చేసి టన్నులకు విందుగా వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని గణనాథుని ప్రార్థిస్తూ ఆనందుతో కేరింతల కొడుతూ దేవుని ముందు నృత్యాలు చేస్తూ, శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో వీరభద్ర గణేష్ మండలి విగ్రహం ఆకర్షణీయంగా నిలిచింది.

**జర్నలిస్ట్ కాలనీలో ఘనంగా వినాయక శోభయాత్ర**

**- వినాయకుడి లడ్డూను 82,116 రూపాయలకు లడ్డూను దక్కించుకున్న గోవిందరావు దంపతులు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ జర్నలిస్ట్ కాలనీలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం సాయంత్రం వినాయక శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజ కార్యక్రమాలు నిర్వహించి ఉట్టి కొట్టె కార్యక్రమం,ఆట పాటలు నిర్వహించి పెద్ద ఎత్తున పిల్లలు, మహిళలు, పురుషులు పాల్గొన్నారు.అనంతరం లడ్డు వేలంపాట లో పాల్గొని 82,116/- రూపాయలకు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగూరు గోవింద రావు, వనిత దంపతులు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏ. గోవిందరావు,దేవేందర్ గుప్తా,రాము యాదవ్, పితాని శ్రీనివాసరావు, మల్లికార్జున్, వెంకట్ రావు, జగదీష్ గుప్తా, దాలినాయుడు, లక్ష్మణ్,రమేష్, సతీష్ కుమార్, గురువయ్య,మహేష్, గణేష్, లక్ష్మినారాయణ తో పాటు జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ. మారుతీ సాగర్, ఎం.లాలయ్య, సుధాకర్ రెడ్డి,జీతయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.అనంతరం శోభయాత్ర నిర్వహించిన గణనాధున్ని గంగమ్మ ఒడికి చేర్చారు.

## జూనియర్ కళాశాలను మండల కేంద్రంలోనే నిర్మించాలి

**ప్లకార్డులతో నిరసన తెలిపిన యువకులు**




**కొడంగల్ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్) :**
దుద్యాల మండల కేంద్రం లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐటిఐ కళాశాలలను నిర్మించాలని దుద్యాల స్థానికులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్మించాల్సిన వీటిని హకీంపేట్ గ్రామంలో నిర్మించేందుకు ఆదివారం ప్రిన్సిపాల్ సెక్రేటరీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు రావడంతో దుద్యాల మండల కేంద్రానికి చెందిన స్థానికులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దుద్యాల మండల కేంద్రంలో నిర్మిస్తేనే చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు, ప్రజలు అందుబాటులో ఉంటుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానీ, జూనియర్ కళాశాల కానీ, ఐటిఐ కళాశాల కానీ ఇవేవీ కూడా దుద్యాల మండల కేంద్రానికి 15 కిమీ దూరంలో ఉన్నాయని, ఇప్పటికే విద్యావైద్యం అందడంలో పూర్తిగా వెనకబడిపోయామనీ, ఇప్పుడు హకీంపేట్ గ్రామంలో నిర్మిస్తే కూడా దుద్యాల తోపాటు చుట్టుపక్కల గ్రామాలకు అందనంత దూరంలో విద్యా వైద్యం అవుతుందనీ, దీనివల్ల విద్యార్థుల చదువులకు అంత రాయం ఏర్పడుతుందనీ వాపోయారు. ప్రాంత అభివృద్ధి కోసం, మండల అభివృద్ధి కోసం ఇవన్నీ కూడా మండల కేంద్రం లోనే నిర్మించాలని, ప్రభుత్వం పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకునే వరకు రోజువారీగా నిరంతర పోరాటం కొనసాగిస్తామని, మండలంలోని అన్ని వర్గాల ప్రజలను రాజకీయాలకతీతంగా ఏకం చేసి పోరాడి సాధించుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకుడు నరేష్ గౌడ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, కలిగే రాములు, తుడుం రమేష్, కడవోని రాములు, బసిరెడ్డి, అహ్మద్ పాషా, నర్సింహులు గౌడ్, మ్యాకల రాజు, అప్సర్, కర్నెశాంతు, ఎం.వెంకటయ్య, రవి నాయక్, గోపాల్ నాయక్, శివప్ప, వెంకటయ్య, రాజమరి, అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి

**- యువకుడు మృతి**

**షాబాద్ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):**
వినాయక నిమజ్జనం చేసేందుకు వెళ్లిన ఓ యువకుడు ఈత కోసం చెక్ డ్యామ్లో పడి మృతి షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన ఇబ్రహీం (32), ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్నేహితులతో కలిసి చందనవెల్లి గ్రామ శివారులోని కల్వారేట్ వాగులో వినాయకుడిని నిమజ్జనం చేశారు. అనంతర అదే వాగులో కొద్ది దూరంలో ఉన్న చెక్ డ్యామ్ వద్దకు స్నానం చేసేందుకు. స్నేహితులతో కలిసి వెళ్లాడు. స్నానానికి వెళ్లి ఇబ్రహీం అందులో ఈత కొట్టేందుకు దుకాడు. దూకిన వ్యక్తి తిరిగి పైకి రాలేదు. స్నేహితులు ఎంత వెతికినా అతని ఆచూకి తెలియలేదు. ఈ విషయమై కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్తులు, పోలీసులు ఎంత వెతికిన అతని ఆచూకి దొరకలేదు. సోమవారం ఉదయం పోలీసులు చెక్ డ్యాం వద్దకు వెళ్ళగానే ఇబ్రహీం మృతదేహం పైకి తెలింది. వెలికి తీసి పోస్ట్ మాస్టర్ నిర్వహించి మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఓయో రూంలో యువతి అనుమానస్పద మృతి



**శేరిలింగంపల్లి జోన్ ( నినాదం) ప్రతినిధి**
గచ్చిబౌలి ఓయో రూంలో యువతి మృతి సంచలనంగా మారింది. ఘటన స్థలంలో రక్తపు మరకలు, మద్యం బాటిల్లో ఉండడం అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. పోలీసులు మాత్రం ఆత్మహత్యగా చెబుతున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఏసిపి శ్రీకాంత్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నారాయణపేట జిల్లా కోసిగి మండలం కడంపల్లి గ్రామానికి చెందిన శృతి నర్సింగ్ విద్య పూర్తి చేసి నార్సింగ్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో నరుసుగా పనిచేస్తున్నారు. శృతి మహబూబ్నగర్లో కోటర్ డ్రైవింగ్ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకుని సమయంలో జీవన్ పాల్ అనే వ్యక్తితో పరిచయమారి పడింది శృతి జీవన్ పాలతో పాటు వెంకటేశు బో మోనాలు గచ్చిబౌలిలోని రెడ్ స్టోన్ ఓయో రూంలో రెండు గదుల అద్దెకి తీసుకున్నారు.

## రోడ్డు దాటుతుండగా లారీ ఢీ కొని వ్యక్తి మృతి

**చేవెళ్ల సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**



రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు పాలై దుర్మరణం చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్ గూడ గ్రామానికి చెందిన ఎర్రవల్లి లింగయ్య వయస్సు దాదాపు (58) నాగర్ గూడ ఎక్స్ రోడ్డులో, రోడ్డు దాటుతుండగా,షాబాద్ నుండి చేవెళ్ల వైపు వెళ్తున్న ఇసుక లారీ అతివేగంగా రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగయ్య అనే వ్యక్తి కళ్ళ పైనుంచి టైర్లు ఎక్కడంతో కాళ్లు నుజ్జు నుజ్జు అయి, తీవ్ర రక్తస్రావం అయింది. స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందారు. లింగయ్య మృతితో నాగర్ గూడలో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనకు కారణం లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడప డమే కారణమని స్థానికులు తెలిపారు.ఘటన స్థలానికి షాబాద్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ కాంతారెడ్డి తెలిపారు.

## వినాయక మండపంలో అన్నప్రసాదం

**- ప్రారంభించిన కేఎం ప్రతాప్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం, కురుమ బస్తీలో పంచముఖి యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంను రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ హాజరై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి,అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచముఖి యూత్ అసోసియేషన్ సభ్యులు నార్ల కంటి విష్ణుకుమార్ కుర్మా, వై. కల్కి మూర్తి, నార్ల కంటి కిషోర్ కుమార్ కుర్మా, శ్రావణ్,అమిత్, సత్యం, నవీన్, మిశ్రా,ప్రణీత్, దినేష్, వంశీ, విష్ణువర్ధన్, అభిషేక్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రవక్త జన్మదిన వేడుకలు



**కొడంగల్ సెప్టెంబర్16 ( నినాదం న్యూస్)**
మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు (మిలాద్-ఉన్-నబీ) కొడంగల్ పట్టణంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని పలు దర్గాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షేకుల్ ఇస్లాం ట్రస్ట్ చైర్మన్ హాఫిజ్ కరీం అష్రఫీ , మాజీ ఉప సర్పంచ్ ఎస్ ఎం గౌసన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పూజ చేతుల మీదగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయ్యాం,, మునీర్ ఖాద్రి, సయ్యద్ హమీద్, సయ్యద్ ఇసాక్ పాషా, షేక్ అహ్మద్, సాబీర్, వాహేద్ రాజ్జా, హైమత్ ఖాన్, హకీం, రహీం , మహెబూబ్ , జాంగిర్,రహీమాత్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం ప్రారంభించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల సందర్భంగా వివిధ కాలనీలలో గణేష్ మండపంలో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించి స్వయంగా భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు.

## అరికపూడి గాంధీని సత్కరించిన కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాసరెడ్డి సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి ఏ సి చైర్మన్ గా నియమితులైన అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, ఫణి, ప్రసాద్, మౌలేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్, చింతల్ 128 డివిజన్ లో ఏర్పాటుచేసిన గణనాథుని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి హాజరైన భక్తులకు ఆయన స్వయంగా అన్న ప్రసాదాలు అందజేశారు.



## నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఆళ్లపల్లి నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు తులం ముత్తిలింగం**




**ఆళ్లపల్లి సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**
నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆళ్లపల్లి నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు తులం ముత్తిలింగం అన్నారు. నాయి బ్రాహ్మణుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని సోమవారం ఆయన జెండా ఆవిష్కరించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు సబ్సిడీతో రుణాలను కల్పించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల ఉపాధ్యక్షులు మైలారపు కేశవరావు, మండల కమిటీ సభ్యులు తులం వెంకటేశ్వర్లు, కోటేష్, తులం శ్రీనివాస్, తులం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి జోన్ (నినాదం) ప్రతినిధి**
మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో తండాలో వినాయకుని మండపం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాదాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శివ నాయక్ ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి దాకా అన్నదాన కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా కమిటీ సభ్యులు డి పుణ్య నాయక్ పళ్లెం రాములు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## దైవ సన్నిధిలో అన్నదానం మహాభాగ్యం

**- నల్లోల వనిత కృష్ణ దంపతులు**





**చేవెళ్ల సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
దైవ సన్నిధిలో అన్నదానం చేయడం మహాభాగ్యమని కౌకుంట్ల గ్రామానికి చెందిన నల్లోల వనిత కృష్ణ దంపతులు అన్నారు. నవరాత్రుల వినాయక ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల గ్రామంలో 5 వ వార్డ్ లో నల్లోళ్ల వనిత క్రిష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్నేశ్వరుని కొలచి విఘ్నాలు తొలగాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పసిడి పంటలతో ఉండాలని కోరారు. విఘ్నేశ్వరుని దైవ సన్నిధిలో అన్నదానం చేసే అవకాశం మహాభాగ్యమని,అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోళ్ల నర్సిములు,మహేష్, గోవర్ధన్, రమేష్, ,తంగడిపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు

## విగ్నేశ్వరుని పూజలో ఆర్డీవో, ఎమ్మార్వో

**చేవెళ్ల సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):**
వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల రచ్చబండ విగ్నేశ్వరుని చేవెళ్ల ఆర్డీవో సాయిరాం,తహశీల్దార్ కృష్ణయ్య దర్శించుకొని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విఘ్నలు తొలగించి విజయాలను అందించే మహాగణపతి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని కోరారు. ప్రజలంతా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో ముందుకెళ్లాలని, వినాయక చవితి వేడుకలను నిమర్జనాన్ని ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని రచ్చబండ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ వస్తావా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణనాథుడి నిమజ్జనం

**చివరి ఘట్టంగా గణనాథుడికి వీడ్కోలు పలికిన వ్యాపారస్తులు, పుర ప్రముఖులు**







**మణుగూరు సెప్టెంబర్ 16( నినాదం న్యూస్) :**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మణుగూరులో ఘనంగా నిర్వహించారు. చివరి రోజు సోమవారం గణనాథుడికి మహిళలు బ్రతకమ్మ పూలతో అలంకరించి ఆడి పాడారు. అనంతరం గణనాథుడికి సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తి గేయాలు ఆలపించారు. మధ్యాహ్నం టైంలో భక్తుల కోసం పెద్ద ఎత్తులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి మణుగూరు పట్టణంలో నిరుపేద భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. గణనాథుడి మందిరంలో అందించిన అన్నదాన ప్రసాదాన్ని వందలాది మంది స్వీకరించి భక్తి పారవశ్యంలో పరవశించిపోయారు. మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న స్టేట్ బ్యాంకు వద్ద నిర్వహించే నవరాత్రులు వ్యాపారస్తులు గత 40 సంవత్సరాలుగా ఉత్సవాల్ని నిర్వహిస్తున్నారు. చివరి రోజు గణనాథుడికి వ్యాపారస్తులంతా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పరవశించిపోయారు. గణేశుడు శోభాయాత్ర సందర్భంగా మణుగూరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ రవీంద్రారెడ్డి సిఐ సతీష్ కుమార్ ఎస్సై మెడ ప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తులో పోలీస్ బంధు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ భద్రత కల్పించారు. గణనాథుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతున్న సందర్భంలో భక్తులు టపాసులు పేల్చే సందర్భంలో జాగ్రత్తలు పాటించే విధంగా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గణనాథుడి సోమ యాత్రకు సందర్భంగా మణుగూరులో పుర ప్రముఖులు ప్రజలు భక్తులు తండోపుతండాలుగా పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా స్వామివారి స్వభాయాత్రను మణుగూరు పట్టణంలో ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా కొనసాగించి. స్వామివారికి మేళ తాళాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాలంటరీని కూడా ఏర్పాటు చేశారు. మణుగూరు మండలం రామానుజారం గోదావరి నది వద్ద ఏర్పాటుచేసిన పుష్కర్ ఘాటు అనుసంధానం చేస్తూ పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం చివరి రోజు కావడంతో మణుగూరు పట్టణంలో అన్ని గణేష్ విగ్రహాలను శోభయాత్రలో పాల్గొన్నాయి. గోదావరి నది వద్ద నిమజ్జనం సమయంలో పుష్కర్ ఘాటు వద్ద భారీ క్రేన్లను పోలీసులు ఏర్పాటు చేశారు. గోదావరి నది ప్రవాహం ఉధృతంగా ఉండటంతో పుష్కర్ ఘాటు వద్ద ప్రమాద గంటలను ఏర్పాటు చేసి అక్కడ నుంచే నిమజ్జనం కార్యక్రమం ముగించారు. నిమజ్జనం సందర్భంగా అశ్వాపురం మణుగూరు ఏడుల బయ్యారం కరకగూడెం పోలీసులు ఆధ్వర్యంలో నిమజ్జన ప్రదేశంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**
మండల కేంద్రంలోని తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా భక్తులు భక్తిశ్రద్ధలతో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు. అత్యంత పూజలు అందుకున్న లడ్డు రూ.పదివేలకు ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు-లలిత దంపతులు కైవసం చేసుకున్నారు. అలాగే కలుశం పాట 5000రూ, తులం ముక్తిలింగం- సుజాత దంపతులు కైవసం





చేసుకున్నారు. స్వామి వారి పట్టు వస్త్రాలు నరేడ్ల ప్రవీణ్-సరిత దంపతులు 2400రూ తీసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు పాట కైవసం చేసుకున్న గౌరిశెట్టి శ్రీనివాసరావు దంపతులను చిరు సన్మానం చేశారు. తదనంతరం గణేశుని నిమజ్జనం ఊరేగింపులో డప్పు వాయిద్యాలతో డీజే చప్పులతో చిన్నారులు, పెద్దలు నృత్యాలు వేస్తూ గణనాథుడి నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునిపై భక్తిని చాటుకున్న చిన్నారులు



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్ )**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాధుని చిన్నపిల్లలు సైతం భక్తి భావాన్ని చాటుకుని విగ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు.చిన్నారులు మూడవత్ భవనీత్ కుమార్,మోక్షిత్ కుమార్,వర్షిత్ విద్యను అందించి భవిష్యత్తును సన్మార్గంలో నడిపించే విధంగా విగ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నారు.

# పండగ వాతావరణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్**

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 16( నినాదం న్యూస్ )**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాన్ని






పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేశామని, అట్టి షెడ్యూల్ ప్రకారం ముందుకు పోతున్నామన్నారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ శ్రీ. ఎం కోదండరెడ్డి ప్రభుత్వం నియమించిందని తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిచే జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంగలకు ఐడిఓసి కార్యాలయానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి. కలెక్టరేట్ ఏవో యూనస్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట లోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్, సీనియర్ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ సంయుక్త వారి ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి నిర్మానుషంగా కొండూరు వారి వీధి ప్రాంతంలో నిసహాయుడిగా అపస్మారక స్థితిలో ఉన్న అతనిని, అక్కడ నివాసం ఉంటూ ఉన్న రాజు అనే వ్యక్తి మా దృష్టికి తీసుకొని రాగా మానవతా దృక్పథం తో వెనువెంటనే స్పందించి అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగినది. వెనువెంటనే 108 సిబ్బందికి వివరించి రప్పించి వెంటనే వారి వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎంజీఎం కు తరలించి, అత్యవసర విభాగంలో వైద్యం అందించడం జరిగినది. ఈ విషయం తెలియపరిచిన రాజు కు స్థానికులు అభినందించారు, వెంటనే స్పందించి వైద్యం అందించిన ఎంజీఎం ఆసుపత్రి వైద్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, సీనియర్ సిటిజన్ వరంగల్ అధ్యక్షులు కే మల్లారెడ్డి, ఆర్గనైజర్ శ్రవణ్,108 సిబ్బంది పైలెట్ గాజెర్ల శ్రీనివాస్, ఈ ఎం టి నరసింహ రాజు, తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ మరమ్మతులు

**గోంద్రియాల,కిష్టాపురం గ్రామాలలో అధిక శాతం నష్టం**

**175 ట్రాన్స్ఫార్మర్లు,11 కేవీ 334 విద్యుత్ తీగలు,721 ఎల్టి స్తంభాలు**

**కోదాడ (అనంతగిరి) సెప్టెంబర్ 15, (నినాదం న్యూస్):**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలు రావడంతో అనంతగిరి మండల పరిధిలోని మొగలైకోట,కిష్టాపురం గ్రామాలలో ప్రమాదానికి గురైన ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్లను సోమవారం విద్యుత్తు డిఈ వెంకటకృష్ణయ్య పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరదలకు అనంతగిరి మండలం మొత్తం మీద 175 ట్రాన్స్ఫార్మర్లు పోవడం జరిగిందని,11 కేవీ 334 స్తంభాలకు సంబంధించిన వైర్లు కొట్టుకుపోయాయని,721 ఎల్టి స్తంభాలు విరగడం జరిగిందని వారు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే యుద్ధ ప్రాతిపదికన కాంట్రాక్టర్లను ఎంగేజ్ చేసి రైతులకు త్వరితగతిన విద్యుత్ ను అందించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున కాంట్రాక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇప్పటివరకు సుమారు 60 శాతం పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 40 శాతం పనులను రెండు,మూడు రోజుల్లో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. మండలంలో గోంద్రియాల, కిష్టాపురం గ్రామాలలో అధిక శాతం నష్టం వాటిల్లిందని వాటి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వినోద్ కుమార్,ఏఈ కీర్తి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి నాయకులు పుల్లారెడ్డి డేగ కొండయ్య గుర్రం వెంకటరెడ్డి లింగా రాజేశ్వర్ రెడ్డి,భద్రారెడ్డి,కిరణ్ రెడ్డి,జ్ఞానేందర్ రెడ్డి,నెల్లూరి వినయ్,గొట్టిముక్కల బాబురావు,రైతులు నాగిరెడ్డి,మాధవరెడ్డి,అప్పిరెడ్డి,వెంకటేశ్వర్లు,చంద్రరావు,నాగేంద్రబాబు,తిరుమలరావు,శ్రీనివాసరెడ్డి,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామాలయం వద్ద ఉట్టికొట్టే కార్యక్రమం విజయవంతం

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**



శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు రామాలయం వద్ద విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్టికొట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో మొదటి బహుమతి 1000రూ మనుశ్రీకి కమిటీ చేతుల మీదుగా ఇవ్వగ రెండో బహుమతి యాసరపు జస్వంత్ 500రూ బోడాయికుంట పోస్ట్ మ్యాన్ శివ అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి భక్తులందరికీ ముఖ్య గమనిక

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**



నవరాత్రులుగా భక్తిశ్రద్ధలతో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని అత్యంత ప్రీతిప్రాతకంగా పూజలు చేసి నవరాత్రులు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా సోమవారం నిమజ్జనం కార్యక్రమంలో అంతే భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు డీజే లు, అశ్లీల నృత్యాలు పెట్టకుండా పోలీస్ వారికి సహకరిస్తూ వారు పెట్టిన నిబంధనలను పాటిస్తూ గణపతి స్వామి వారిని నిమజ్జనం చేయగలరని వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరినారు.

## వేలంపాటలో గణపతి లడ్డు కైవసం చేసుకున్న ముస్లిం యువకుడు

**చేవెళ్ల సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):**



నవరాత్రుల వినాయక ఉత్సవాల సందర్భంగా పూజలు అందుకున్న వినాయక లడ్డును ముస్లిం యువకుడు కైవసం చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామంలోని గల్లి డాన్స్ యూత్ ఆధ్వర్యంలో పూజలు అందుకున్న బొజ్జ గణేషుడి ప్రసాదాన్ని మొహమ్మద్ మొయిస్ అనే ముస్లిం యువకుడు హిందూ యువకులతో పోటీగా వేలం పాటలో పాల్గొని 25 వేల రూపాయలకు గణేష్ ప్రసాదాన్ని చేజిక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మొయిస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి తను తన స్నేహితులు కలిసి గణేష్ లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకుంటున్నము అని కుల మతాలకు అతీతంగా మేము వేలంపాటలో పాల్గొనడమే కాకుండా ప్రతి రోజూ పూజలో పల్గొంటున్నము అని అన్నాడు. మేమంతా కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉంటామని, తాను ముస్లిం అయినప్పటికీ హిందువుల పండుగల,సంప్రదాయం పాటిస్తానని, వినాయక పూజలో ప్రతిరోజు పాల్గొన్నామని అన్నారు. మాకు ఇలాంటి కులమత బేధాలు లేవని మా ముస్లిం పండుగలకు హిందువులను కూడా పిలుస్తామని, హిందువుల పండుగలకు మేము కూడా గ్రామంలోని యువత కలిసిమెలిసి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కందవాడ హనుమాన్ టెంపుల్ లడ్డూ రూ.1,07000

**చేవెళ్ల, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**



చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణేష్ లడ్డూ వేలం పాటలో రూ. 1,07000 (లక్ష ఏడు వేలు) సీనియర్ న్యాయవాది క్రిష్ట గౌడ్ లడ్డూను కైవసం చేసుకున్నాడు. గుండాల రచ్చబండ లడ్డూ ఏరూ. 2,01100 చేవెళ్ల మండల పరిధి గుండాల గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన గణపతి లడ్డూ రూ. 2,01100 లకు గంగిడి జంగారెడ్డి జెన్నమ్మ దంపతులు దక్కించుకున్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర



**చింతపల్లి, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణేష్ నిమజ్జన శోభాయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామివారి లడ్డూల వేలం పాటలో స్వామివారి పెద్ద లడ్డును రూ. 1,51,000లకు వందనపు ఆంజనేయులు, చిన్న లడ్డును తెరేటుపల్లి లక్ష్మయ్య రూ. 51000లకు దండను, ఇరవై ఒక్క వెయ్యి రూపాయలకు రేణిగుంట్ల శ్రీకాంత్‌లు వేలంపాటలో దక్కించుకున్నారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ విగ్రహ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పాడిన స్వామి వారి లడ్డూ వేలం పాటలో పెద్ద లడ్డును రూ. 1,21000లకు ఉప్పల మోహన్, చిన్న లడ్డును రూ. 60000లకు మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరిలు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో ఘనంగా గణనాథుడికి వీడ్కోలు**

**కోదాడ,(అనంతగిరి), సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆదిదేవుడు విగ్నేశ్వరుని నిమజ్జనం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గింజుపల్లి రఘు కొబ్బరికాయ కొట్టి శోభయాత్ర ప్రారంభించారు. విఘ్నాలు తొలగించి శుభం కలిగించే గణనాథుడిని తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి ఖానాపురం గ్రామవాసులు కనులు పండుగగా శోభయాత్ర నిర్వహించి కోదాడ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామంలోని పురవీధులలో విఘ్నేశ్వరుని తిప్పుతూ డీజే నృత్యాలతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పాల్గొన్నారు.




## జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తులు యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ దిగ్విజయంగా జరుపుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి విఘ్నాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా 9 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా జరుపు కున్నారని హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు జరుగనున్న నిమజ్జన కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ లు ప్రదీప్, సంగీత్, క్యాంపు కార్యాలయ సిబ్బంది శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ గణనాథుడు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**
గణపతి నవరాత్రుల సందర్భంగా విశేష పూజలందుకున్న భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన గణనాథుని భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరంకు బయలుదేరారు. పూజారి వినయ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే గండ్ర దంపతులు పాల్గొన్నారు. పూజల అనంతరం గణపయ్యను వాహనంలో కాళేశ్వరం గోదావరి త్రివేణి సంగమానికి సాగనంపారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




**కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. స్థానిక అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ షేక్ కబీర్దాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేస్తూ సిపిఎం ప్రజా పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెల్లిందని వారన్నారు. మొన్న కురిసిన భారీ అతి భారీ వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా నష్టపోయా



యని రైతుకు ఎకరానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ ఖర్చు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని అన్నారు. రైతులకు ఎలాంటి శరత్తులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతు భరోసా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమా ండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, కమిటీ సభ్యులు మన్యం వెంకటయ్య, లక్ష్మణరావు, జుట్టు కొండ వీరయ్య, సాధే కోటేశ్వరరావు, బిక్షమయ్య ,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా షేక్ కబీర్దాసును ఏకీభ్రంగా ఎన్నుకోన్నారు. సమావేశ అనంతరం అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు.

## లడ్డు వేలం పాటను దక్కించుకున్న మాలి దేవీ రాంసింగ్ దంపతులు

**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్ )**
మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని రామ విలాస్ బజార్ సునార్ సంఘం గోల్డ్ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నవరాత్రులు మండపంలో గణనాథుడు పూజలను అందుకున్నారు. విగ్రహని అందజేసిన దాత మాలి ప్రతాప్ సింగ్ అన్నమ్మ దంపతులు,ఎల్లప్పుడూ వ్యాపారాలతో రద్దీగా ఉండే రామ విలాస్ బజార్‌లో ప్రతి సంవత్సరం లడ్డు పాట రసవతారంగా జరుగుతుంది. అలాగే ఈ సారి జరిగిన లడ్డు వేలం పాటలో మాలి దేవి రాంసింగ్ తనయుడు జగదీశ్వర్ కుటుంబ సభ్యులు 22116/ రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. మౌర్య స్వామి దంపతులు మరో చిన్న లడ్డును 5516/ రూపాయలకు,కత్రి శ్వేత దంపతులు 2216/ రూపాయలకు లడ్డూ,రాంపురం ఎల్ఐసి కృష్ణ హుండీ పాట 6616/ రూపాయలకు దక్కించుకున్నారు. విఘ్నేశ్వరుని మండపంలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు,హుండీ దక్కించుకున్న భక్తులకు విఘ్నాలు తొలగి గణనాథుని ఆశీస్సులతో చేసే ప్రతి వ్యాపారంలో లాభపెక్ష కలిగి కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుంది.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వరంలోని మండప గణనాథుడికి ప్రత్యేక గుర్తింపు అనేది ఉంటుంది. అలాగే అన్నదానం నిర్వహణ కూడా ఎంతో హోట్టహాసంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు.నవరాత్రులు యువకులు గణనాథుని పై భక్తితో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు,మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించడంతో పాటు ప్రతి



పూజ కార్యక్రమంలో ప్రత్యేక భక్తిశ్రద్ధలను చూపించారు. డప్పు వాయిద్యాలతో, ఆటపాటల నవృత్యాల నడుమ గణనాథుని భక్తి శ్రద్ధలతో మళ్లీ రా గణనాథుడు అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ,సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్,మాలి రాంసింగ్,మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు,మాండన్ కరణ్ సింగ్, గోగునాథ్ గోపి,గోగునాద్ దోలత్ రామ్,మాలి విజయ్,తునగర్ సైదుల్,మౌర్య రాంకిషన్,రునావల్ వీరన్న,గణేష్,కళ్యాణ్,రాజు, పరమేష్, చిన్న,స్వామి, అరవింద్,యాకు, సందీప్,అనిల్, నరేష్,చింటూ, తునిగర్ గోపి,మునావర్ అనిల్,బట్టి సంజయ్,జస్వంత్,సాయి తేజ,సునీల్,వీరన్న, విజయ్,మహేందర్,సురేష్,యాకుబ్,శేషు, అశోక్,జగదీష్,విజయ్,వీరన్న, కిషోర్,మహిళా భక్తులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులదే సాయుధ పోరాట చరిత్ర

**చింతపల్లి, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్)**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావులు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలోని గడియ గౌరారం, వర్కాల, వింజ మూరు, నసర్లపల్లి, తిరుమలాపురం గ్రామాలలో అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం సర్కార్ కు తొత్తులుగా మారిన మతోన్మాదులు, సాయుధ పోరాట చరిత్రను హిందూ ముస్లిం పోరాట చరిత్రగా వక్రీకరించడం దురదష్టకరమని అన్నారు. ఈ పోరాటంలో గ్రామ గ్రామాన మట్టి మనుషులు తిరుగుబాటు చేసి దొరల గడిలను కూల్చివేయడం జరిగిందన్నారు. సాయుధ పోరాటంలో గుండ్రాంపల్లి, బైరాన్ పల్లి, కడివెండి గ్రామాలలో చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించడం జరిగిందని, ఈ పోరాటంలో అనేకమంది అమరుల



య్యారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె నరసింహ, గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వనమాల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సీనియర్ నేత ఉజ్జిని యుగేందర్రావు, రామారావు, నాగరాజు, నరసింహ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనంలో పాల్గొన్న రాంనగర్ యూత్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 16( నినాదం న్యూస్)**
గణేష్ నిమజ్జన కార్యక్రమం చౌటుప్పల్ పట్టణంలో సోమవారం వైభవంగా జరిగింది. మున్సిపాలిటీలోని 12వ వార్డు కంచరకుంట్ల కాలనీ విశ్వసేవక్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకుని నిమర్జనంలో పాల్గొన్న రాంనగర్ యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో విశ్వసేవ యూత్ సభ్యులు కంచరకుంట్ల శశిధర్ రెడ్డి, రాజశేఖర్, కిరణ్, రాం నగర్ యూత్ సభ్యులు పాక చిరంజీవి,కడెం జానీ, ఎర్రసాని శేఖర్ ,సారంగి విష్ణు, కడెం విష్ణు, చింతల కిషన్,కొత్తోజు వెంకటాచారి, బుడ్డ సురేష్, ఎన్నమల్ల నరసింహ,రమణయ్య,శ్రీనివాస్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్)**
మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన కీ.శే. పులిగిల్ల శంకరమ్మ, కీ.శే.గోరుకంటి భారతమ్మ గార్ల కుటుంబసభ్యులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉప్పు భద్రయ్య మాజీ వైస్ ఎంపీపీ, బిమిడి ప్రదీప్ జీల చేతులమీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, అధికారంలో లేని సమయాల్లో కూడా ప్రజలకు అండగా నిలిచిందని, ఇక ముందు కూడా గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్కీడ్రాలో కిరణ్ కుమార్‌కు గణపతి లడ్డు కైవసం





**కాటారం, సెప్టెంబర్ 16 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం కేంద్రంలో స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో గణనాథుని వద్ద లడ్డు కోసం లక్కీ డ్రా తీశారు. కార్యక్రమానికి కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొని లక్కీ డ్రా ద్వారా విజేతను ప్రకటించారు. విజేతగా జనగామ కిరణ్ కుమార్ లడ్డును కైవసం చేసుకున్నారు. 51కేజీల లడ్డును అందజేశారు. కార్యక్రమంలో స్వయం కృషి స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు, గణపతి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం.. విజ్ఞాన భాండాగారం

**- చౌటుప్పల్ ఏసీపీ పీ.మధుసూదన్ రెడ్డి**




**చౌటుప్పల్ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్)**
పుస్తకం కాగితం రూపంలో ఉండే విజ్ఞాన భాండాగారమని చౌటుప్పల్ ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఒక మంచి పుస్తకం పదిమంది స్నేహితులతో సమానమని తెలిపారు. ఎంతోమంది మేధావులు తమ విజ్ఞానాన్ని పుస్తక రూపంలో విడుదల చేస్తారని చెప్పారు. ప్రతి ఊళ్లో గ్రంథాల యం, ప్రతి ఇంట్లో పుస్తకాలు ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞానం కోసం మంచి పుస్తకాలను చదివే అలవాటును అలవర్చుకోవాలని సూచించారు. 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో' అని పెద్దలు చెప్పిన మాటను గుర్తు చేశారు. పుస్తకాలు లేని ఇల్లు కిటికీలు లేని గృహం లాంటిదని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుంచి పుస్తక పఠనం అలవాటు చేయడం వల్ల భాషా నైపుణ్యం, విజ్ఞానం పెరుగుతుందని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు, యువతకు, మహిళలకు, పెద్దలకు విజ్ఞానాన్ని, వినోదాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలను గ్రామస్థాయిలోకి తీసుకు వచ్చినందుకు నవ చేతన పబ్లిషింగ్ హౌస్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి పొట్ట సత్యం, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్, రామలింగం, టంగుటూరి రాములు, రొండి నరసింహ, రెహమాన్, జి. భాస్కర్, నవచేతన సంచార పుస్తకాలయం ఇన్చార్జి సుధాకర్, సిబ్బంది స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడి లడ్డుని కైవసం చేసుకున్న దేప శ్యాంసుందర్

**చౌటుప్పల్ సెప్టెంబర్ 16( నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9 రోజులు పూజలందుకున్న లడ్డూ ప్రసాదంను నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ 90వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. అతని కుటుంబానికి ఆ గణనాథుని ఆశీ ర్వాదం ఎల్లవేళలా ఉంటా యని, వినాయకుడి కృపతో అష్ట ఐశ్వ ర్యాలు, సుఖఃసంతోషాలు కలగా లని కమిటీ తరఫున కోరుకోవడం జరిగిందన్నారు. అత్తపురం భుపాల్ రెడ్డి, మునుకుంట్ల నర్సింహా గౌడ్, బోంతల రఘుపతి,ఈద్దుల హరిప్రసాద్,పబ్బు శ్రీనివాస్ గౌడ్ ఈద్దుల మస్తాన్ బాబు,ఎండబెట్ల జగన్ గౌడ్, వెంకటరెడ్డి, యాదగిరి గిరివర్ధన్, ఇంద్రసేన అశోక్, మహేష్, హరిప్రసాద్, ఈశ్వర్, శివ కుమార్, సాయి నేత, విజయ్ కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## తదుపరి ఢిల్లీ సిఎం ఎవర్నదానిపై చర్చ

**- కేజ్రీవాల్ రాజీనామా నిర్ణయంతో ఉత్కంఠ**
**పార్టీలో పలువురు ప్రముఖుల పేర్లపై చర్చ**



**న్యూఢిల్లీ :** ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ రాజీనామా ప్రకటనతో ఇప్పుడు తదుపరి ఢిల్లీ సిఎం ఎవరన్న చర్చ మొదలయ్యింది. కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్థుడు ఎవర్న చర్చ మొదలయ్యింది. ఇది నాకు నేను విధించుకునే అగ్నిపరీక్ష. రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా' అంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పదవి కాలం కొన్ని నెలలు మాత్రమే ఉన్నప్పటికీ.. కీలక అంశాలపై పార్టీ వైఖరిని స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఆప్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే పార్టీ శ్రేణుల్లో విస్తృత ఆమోదం ఉన్న నాయకుడు లేదా నాయకురాలని సీఎం పదవికి ఎంపిక చేయాలని నాయకత్వం చూస్తోంది. దీంతో కేజ్రీవాల్ వారసుడు ఎవరు? ఆయన జైల్లో ఉన్నంతకాలం ప్రభుత్వాన్ని, పార్టీని చక్కబెట్టిన మహిళా మంత్రి, పార్టీ సీనియకురాలు అతిషిని ఏకగ్రీవంగా ఎంపిక చేస్తారా?. లేక ఇంకెవరికైనా బాధ్యతలు అప్పగిస్తారా?.. ఇలా అనేక ప్రశ్నలు రాజకీయవర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ఉన్నవారంటూ కొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. విద్యాశాఖతో పాటు పలు కీలక శాఖలను నిర్వహిస్తున్న మంత్రి అతిషి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో ఆమె చదువుకున్నారు. ఢిల్లీలో పాఠశాలల్లో విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి ఆప్ ప్రభుత్వం చేసిన కృషిలో ఆమె కీలకంగా వ్యవహరించారు. కల్కాజీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆమె ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్ సిసోడియా అరెస్ట్ అయ్యాక ఆమె మంత్రి అయ్యారు. సీఎం కేజ్రీవాల్, మనీష్ సిసోడియా జైలులో ఉన్నప్పుడు ఆమె పార్టీని నడిపించారు. ఆగస్టు 15న ఢిల్లీ ప్రభుత్వ స్వాతంత్య దినోత్సవ కార్యక్రమంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేందుకు అతిషిని కేజ్రీవాల్ ఎంచుకున్నారు.మంత్రి సౌరభ్ భరద్వాజ్ కూడా ఢల్లీ సీఎం రేసులో ఉన్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రభుత్వ ప్రభుత్వంలో విజిలెన్స్, హెల్త్ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. లిక్కర్ పాలసీ కేసులో సిసోడియా అరెస్టయిన తర్వాత ఆయన కూడా మంచి పేరు పొందారు. గతంలో భరద్వాజ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేశారు. ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అగ్రనేతలు జైలులో ఉన్నప్పుడు పార్టీని చక్కబెట్టిన కీలక నేతల్లో ఈయన కూడా ఉన్నారు. ఆప్ జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న రాఘవ్ చద్దా పేరు కూడా సీఎం రేసులో వినిపిస్తోంది. ప్రస్తుతం ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్టీ కీలక నేతల్లో ఒకరిగా ఆయన గుర్తింపు ఉంది. కెరీర్ పరంగా గతంలో ఆయన అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆప్ ప్రారంభమైన నాటి నుంచి ఆయన పార్టీలో కొనసాగు తున్నారు. గతంతో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే కూడా పనిచేశారు. పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. పార్లమెంట్‌లో కీలక సమస్యలపై గళం విప్పుతారని ఆయనకు మంచి గుర్తింపు ఉంది. పార్టీ సీనియర్ నాయకుడ్కెన కైలాష్ గెహ్లాట్ పేరు కూడా సీఎం రేసులో ఉన్నవారి జాబితాలో వినిపిస్తోంది. వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. ఢిల్లీలోని ఆప్ సీనియర్ నాయకుల్లో ఆయన ఒకరిగా ఉన్నారు. రవాణా, ఆర్థిక, గృహ వ్యవహారాలు వంటి కీలకమైన శాఖలను ప్రస్తుతం మంత్రిగా నిర్వర్తిస్తున్నారు. 2015 నుంచి ఢిల్లీలోని నజాఫ్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టు రెండిరటిలోనూ ప్రాక్టీస్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. 2005-2007 మధ్య హైకోర్టు బార్ అసోసియేషన్‌లో మెంబర్ ఎగ్జిక్యూటివ్‌గా కూడా పనిచేశారు. ఢిల్లీ సీఎం పీఠం రేసులో ఆప్ వ్యవస్థాపక సభ్యుడిగా ఉన్న సంజయ్ సింగ్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. 2018 నుంచి ఆయన రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. పార్లమెంట్‌లో పలుమార్లు ఆకట్టుకునేలా ప్రసంగాలు చేశారు. ఆప్ ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా ఉన్నారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, జాతీయ కార్యవర్గ, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. కీలక సమస్యలపై పార్టీ వైఖరిని మీడియాకు తెలియస్తుంటారు. నిత్యం మీడియా చర్చల్లో పాల్గొంటుంటారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈయన కూడా అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.

## వెలమ సంక్షేమ మండలి లంబోదరుని లడ్డు రూ.1,77,300



**జగిత్యాల, నినాదం న్యూస్:** జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథుని లడ్డూ కనివినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో ధర పలికింది. సోమవారం మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన వేలం పాటలో 1,77,300 ధర పలికింది. మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన ఈ వేలం పాటలో ఎండపల్లి మండలం అంబారి పేట కు చెందిన అన్నమనేని జలపతిరావు - భారతమ్మ కుమారులు అన్నమనేని సంజీవరావు - వనజ అన్నమనేని సంతోష్ రావు - అజిత దక్కించుకున్నారు. ఇదిలా వుండగా గణనాథుని లడ్డును దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటాపోటిగా వేలంలో పాల్గొన్నారు. వేలంలో లడ్డూను దక్కించుకున్న అన్నమనేని సంతోశ్ రావు, సంజీవ రావు లు మాట్లాడుతూ స్వామివారి లడ్డు దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కాగా లడ్డును దక్కించుకున్న సంతోష్ రావు కుటుంబ సభ్యులకు పద్మనాయక, ఉత్సవ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

### -గణేశుడికి చివరి రోజు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్) :**
తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో భక్తులు గణపతి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకున్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలలో స్వామివారిని రోజుకో రకంగా అలంకరించి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు జరిగినన్ని రోజులు భక్తులు భక్తిశ్రద్ధలతో శుభ్రత తో స్వామివారి భజనలు కీర్తనలు పారాయణం చేస్తూ సంతోషంతో నిర్వహించారు. చాలా చోట్ల స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించి ఎంతోమంది భక్తుల కడుపు లు నింపారు. పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఆ స్వామివారి సన్నిధిలో తమ వంతు పాత్ర వహించి పూజలు చేసి ఉత్సవాలను జరుపుకున్నారు. అందులో భాగంగానే సోమవారం చివరి రోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక హారతులు పూజలు నిర్వహించి బూడిద గుమ్మడి కాయతో దిష్టి తీసి స్వామివారిని నిమజ్జనానికి తరలించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి వెళ్లి రావయ్యా గణపయ్య మీ రాక కోసం ఎదురు చూస్తామంటూ సాగనంపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.



## ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

### -మిలాద్-ఉన్-నబీని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్,సెప్టెంబర్ 16(నినాదం న్యూస్ ):**
శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త గారి బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్- నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు, సోదరీ మణులందరికీ వెలి చాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ సహనం, సిద్క్ సత్యనిష్ట తహారత్ పవిత్రత, జకాత్ సహాయం రహ్మా దయ అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు.ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ, పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను ఇంటింటా భక్తిశ్రద్ధల మధ్య, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన సూచించారు.ప్రవక్త చెప్పిన శాంతి మార్గమే ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు



**కరీంనగర్, సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):**
కరీంనగర్ కమిషనరేట్ కేంద్రం లోని జాన్ విల్సన్ హాలు నందు గణేష్ నిమజన బందోబస్తులో పాల్గొనే అధికారులకు సోమవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, నిమజ్జన కేంద్రాలయిన మానకొండూరు చెరువు , చింతకుంట కెనాల్ , కొత్తపల్లి చెరువులతో పాటు , గణేష్ శోభాయాత్ర జరిగే రూట్ ల యందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద మరియు ఇతర ముఖ్యమైన చోట్ల పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశామని, పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో రూఫ్ టాప్ లో సైతం బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు మరియు సిబ్బంది అంతా నిమజ్జన కార్యక్రమం ముగిసే వరకు అప్రమత్తంగా వుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీస్ పరంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా పోలీసులు జారీచేసిన నియమాలు ఉల్లంఘించి ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వెళ్లిరావయ్యా... గణపయ్యా

- జమ్మికుంటలో నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసిన అధికారులు
- మొదటి నిమజ్జనం 6 గంటలకు మొదలు.
- చివరి నిమజ్జనం రాత్రి 12 గంటల వరకు పూర్తి చేయాలి.
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పట్టణ సీఐ వర గంటి రవి.
- నాయిని చెరువు పై భారీ క్రేన్లు లైటింగ్ ఏర్పాటుచేసిన మున్సిపల్ అధికారులు





**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సుమారు 92 గణపతి విగ్రహాలు ప్రతిష్టించి ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని నాయిని చెరువు పై అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి నిమజ్జనం సాయంత్రం 6 గంటలకు మొదలవుతుందని చివరిది రాత్రి 12 గంటలకు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నాయిని చెరువులో నిమజ్జనం చేయడానికి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో భారీ ఏర్పాటు చేశామని వినాయక మండప కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. సోమవారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను గాంధీ చౌరస్తా మీదుగా నాయిని చెరువు వద్దకు చేరుకొని నిమజ్జనం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా మద్యం షాపులు ప్రభుత్వం బంధు ప్రకటించడం తెలిసింది. కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు నిమజ్జనం సమయంలో డిజె సౌండ్ సిస్టం వాడకూడదని పోలీసులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పారి శబ్దాలు చేయడం నిషేధించబడిందని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరగడానికి పోలీసులు గస్తీ తిరుగుతూ మండప నిర్వాహకుల కు సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు సాగారు. రాత్రి 9 గంటల వరకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

## గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు





- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- జిల్లావ్యాప్తంగా 580 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు

**జగిత్యాల, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణంలో సోమవారం పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ నిమజ్జనం ఉత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా రావడం జరుగుతుందని వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 580 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశాంత నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన, చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రఘు చందర్ రవీంద్ర కుమార్ రంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, రామ్ నర్సింహారెడ్డి, రవి, కృష్ణారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు

- పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కుమారులు
- ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్ రావు
- సాగు,త్రాగు నీటి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు 93వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల రాజేశ్వర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారి కుమారులు కిషన్ రావు,శ్రీనివాస రావు,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు,కుటుంబసభ్యులు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.పేదల పక్షాన నిలబడి వారికి కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేశాడని,గల్లి నుండి ఢిల్లీ వరకు అందరితో కలివిడిగా మెదిలి హుజురాబాద్ అభివృద్ధికి తనవంతు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,ప్రజలకు సేవ చేయడంలో ప్రణవ్ ముందు ఉంటున్నారని,రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ మరింత సేవ చేస్తారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ..హుజురాబాద్ ప్రాంతానికి వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు సేవలు మరువలేనివని,హుజురాబాద్ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావున ఇక్కడి రైతుల అవసరాలకు గుర్తించి అప్పుడే కాకతీయ కేనాల్ ఈ ప్రాంతానికి రావడానికి కృషీ చేశారని,వారి కృషి వల్ల ఈనాడు హుజురాబాద్ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందని అన్నారు.తాగునీటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు మంచినీటిని ఇంటి ఇంటికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సుమారు ఎనిమిది కోట్లు ఆనాడే మంజూరు చేయించి 33 గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం కృషి చేశారని అన్నారు.వారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలను కుటుంబ సభ్యులుగా ముందుకు తీసుకుపోతమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడుబండ్ల పంపిణీ
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వాఖ్యలు



**కరీంనగర్, సెప్టెంబర్ 16(నినాదం న్యూస్ ):**
రోటరీ క్లబ్ కరీంనగర్ చేస్తున్న సేవలు అభినందనీయని, సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ కు ప్రత్యేకత ఉందని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రోటరీ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నిర్వహించిన తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కరీంనగర్ , రోటరీ క్లబ్ మొయినాబాద్ సహకారంతో పది తోపుడు బండ్లను వీధి వ్యాపారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా సోమవారం రోజున వీధి వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వీధి వ్యాపారులతో మాట్లాడారు.రోజువారి ఆదాయం ఎలా ఉంటుంది, మీ కుటుంబ పోషణ సరిపోతుందా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందించిన తోపుడు బండిని కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని ఇంజనీర్ లు జీవి కిషన్, పవన్ కృష్ణ, కిరణ్ కుమార్, అరవింద్, రామేందర్, రాజశేఖర్ లను కేంద్రమంత్రి బండి సంజయ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కె. ఆనంద్, రోటరీ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు జి. వెంకట కిషన్, కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీటీ రామారావు, రామ్ మోహన్ రావు, ఆనంద్ కుమార్, పసుల తిరుపతి, ప్రభాకర్ రావు, చందర్ లక్ష్మీనారాయణ ,ఆంజనేయులు ,రాజేందర్, తిరుపతి, రోటరీ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురు దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో కదలి రావాలి

**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్ ):**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 18 బుధవారం రోజున నిర్వహించ తలపెట్టిన మేదర సంఘం ర్యాలీకి భారీ ఎత్తున మేదర కులస్తులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు మధిర రవి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మేదరసంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఈనెల 18 బుధవారము రోజున ఉదయము 10 గంటలకు జరుగు ప్రపంచ వెదురు దినోత్సవం వేడుక కరీంనగర్ జిల్లాలోని గీత భవన్ చౌరస్తా నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వద్దకు అందరము కలిసి ర్యాలీగా వెళ్లి గౌరవ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రము ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లాలోని ప్రతి మండలము గ్రామము నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రపంచ వెదురు దినోత్సవం విజయవంతం చేయగలరని రవి కోరారు ఇట్టి సమావేశమునకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిపిరెడ్డి లచ్చయ్య గారు సహాయ కార్యదర్శి సిలువేరు సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ కుల రాజనర్సు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు ఏకుల రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం సర్వేశం కొత్తపెల్లి మండల అధ్యక్షులు మధిర గంగాధర్ పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య రేపాల వీరస్వామి ప్రభాకర్ బాలయ్య వెంకన్నరసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

### -ముస్లిం సమాజానికి మౌలానా నూరిమియా పిలుపు

### -రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్):**
మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మౌలానా నూరిమియా మురాదా బాది, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మీలాదున్నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక బహిరంగ సభలో మౌలానా నూరిమియా మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు దాదాపు 1000కి పైచిలుకు ముస్లింలు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హాఫీజ్ యూసుఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసఫోద్దీన్ ఖాద్రి రియాజ్, మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, అయ్యుబ్ ఖాన్, హాబీబ్ ఖాద్రి, అబ్బాస్, యూసుఫ్ బేగ్, సయ్యద్ మునీరుద్దీన్ ఖాద్రి, సలావుద్దీన్, ఉమర్ ఖాద్రి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ న్యాయవాద దినోత్సవం



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం న్యూస్ ):**
లయన్స్ క్లబ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రపంచ న్యాయవాద దినోత్సవం జరుపుకోన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు లయన్ వెంగల్ దాస్, శ్రీనివాస్ లయన్, బట్టు రాజేందర్ లయన్, బట్టు వెంకటేష్ ని సన్మానించుకోవడం జరిగినది,ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ లయన్ చింతల కిషన్ పటేల్ క్లబ్ సెక్రటరీ బట్టు రాజేందర్ మాచినేని చక్రధర్ లయన్ చింతల లావణ్య అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధూమ్ర వర్ణుడు రూపంలో మరకత గణపతి



**అల్వాల్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):**
శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ధూమ్ర వర్ణుడు రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి స్వామివారికి సుప్రభాత సేవ లక్ష్మీ గణపతి రుద్ర మృత్యుంజయ హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రేపు అనగా మంగళవారం మహా పూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని భక్తులు పాల్గొ ని తీర్థ ప్రసాదాలు పొందాలని కోరారు

# జలుబు, దగ్గు.. అపోహలు

రోగ నిరోధక శక్తి మనకు ప్రకృతి సిద్ధంగానే వస్తుంది. అయితే, కాలంతోపాటు మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. దీంతో మనలో స్వయం సిద్ధంగా ఉండే రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నపాటి ఇన్ఫెక్షన్లకే అనారోగ్యం బారినపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి.

వానాకాలం మధ్యలోకి వచ్చేశాం. ముసుర్లు, ఓ మోస్తరు వానల్లో తడవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జలుబు, దగ్గు లాంటి సమస్యలు పట్టి పీడిస్తుంటాయి. అయితే, దగ్గు, జలుబులు మామూలు వ్యాధులే అయినా, వీటి చుట్టూ మనలో ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుంటే మంచిది.



**దగ్గు, జలుబులకు యాంటిబయాటిక్స్ వాడాలా?..**
బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకే యాంటిబయా టిక్స్ అవసరమవుతాయి. దగ్గు, జలుబులేమో వైరస్‌ల వల్ల వస్తాయి. కాబట్టి, యాంటిబ యాటిక్స్ తరచుగా, క్రమరహితంగా తీసుకుంటే మన ఆరోగ్యానికి మంచి కంటే చెడే ఎక్కువ.

**పెరుగు, ఇతర పాల ఉత్పత్తులతో జలుబు వస్తుందా?...**
ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా రోగాలు వస్తాయి. సాధారణంగా, జలుబు కారణంగా మ్యూకస్ (శ్లేష్మం) ఉత్పత్తి అవుతుంది. ఇక పెరుగులో ప్రొబయాటిక్స్ ఉంటాయి. ఇందులో ఉండే బ్యాక్టీరియా నిజానికి మనిషి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

**ఓవర్ ద కౌంటర్ టానిక్‌లు ఇన్ఫెక్షన్‌ను తొందరగా నయం చేస్తాయా?...** డాక్టర్ సూచన లేకుండా మందుల దుకాణాల్లో కొనే టానిక్‌లు హానికరమైనవి. వీటి వాడకంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో. అవి కేవలం రోగ లక్షణాలను మరుగునపరుస్తాయి. అలా రోగం నుంచి ఉపశమనం కలగజేస్తాయి.

**ఇవి పిల్లల్లో బలహీన రోగ నిరోధక శక్తికి సంకేతాలా?...**
పిల్లల్లో దగ్గు, జలుబు తరచుగా వస్తుంటే అది అలర్జీకి సంకేతం. అంతేతప్ప బలహీనమైన రోగ నిరోధక శక్తికి సూచన కాదు.

**జలుబులాగే అన్ని రకాల దగ్గులూ ఇతరులకు వ్యాపిస్తాయా?...** బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్ ద్వారా వచ్చిన దగ్గు ఇతరులకు వ్యాపిస్తుంది. అదే అలర్జీ, ఆస్తమా, శ్వాసనాళంలో మంట కారణంగా అయితే మాత్రం చాలావరకు ఇతరులకు వ్యాపించవు.

**ఫ్లూ వ్యాక్సిన్ల వల్ల మళ్లీ ఫ్లూ దాడిచేస్తుందా?...** ఏడాదికోసారి డాక్టర్లు సూచించే ఫ్లూ వ్యాక్సిన్లలో క్రియాశీలం కాని వైరస్‌లు ఉంటాయి. ఇవి మళ్లీ ఇన్ఫెక్షన్లకు ఎంతమాత్రం కారణం కాదు. కాబట్టి, ప్రతి ఏటా పిల్లలకు ఫ్లూ టీకాలు వేయించవచ్చు.

**మామూలు జలుబు అయితే, పిల్లలు బడికి వెళ్లొచ్చా?...** దగ్గు, జలుబు సాధారణంగా వైరస్‌ల కారణంగా వస్తాయి. ఇవి రోగుల దగ్గర్లో ఉన్నవారికి ఒకరినుంచి మరొకరికి సోకే ప్రమాదం ఉంది. కాబట్టి పిల్లలను ఇంట్లోనే ఉంచాలి. తగిన చికిత్స అందించాలి.

# సుగుణాల త్రిఫలా చూర్ణం



మూడు రకాల పండ్లతో చేసే త్రిఫలా చూర్ణం గొప్ప ఆయుర్వేద ఔషధం. ఇది పొట్టకు సంబంధించిన సమస్యల నివారణలో దోహదపడుతుంది. మలబద్ధకం, పొట్టలో ఆమ్లం వంటివాటికి త్రిఫలను దివ్యౌషధంగా పరిగణిస్తారు. ఆయుర్వేద వైద్యుడి సలహా మేరకు ఈ చూర్ణాన్ని తీసుకుంటే పొట్టకు సంబంధించిన ఎన్నో వ్యాధులకు పరిష్కారం లభిస్తుంది. ఇక త్రిఫల పొట్టకు మాత్రమే కాదు కండ్లు, వెంట్రుకలు, చర్మ ఆరోగ్యానికీ మంచిదే. ఈ పొడిలో ఎక్కువ వరకు ఉసిరికాయ పొడి ఉంటుంది. కేశాలు, చర్మకణాల మరమ్మతుకు ఉసిరిలో ఉండే విటమిన్ సి ఉపకరిస్తుంది. త్రిఫల తీసుకోవడం వల్ల కురులు బలంగా అవుతాయి. చర్మం కాంతిమంతంగా మారుతుంది. ఆయుర్వేద వైద్యుల ప్రకారం ఇది కండ్లకూ మేలుచేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ లాంటి తీవ్రమైన రోగాలను కూడా నివారించగలవు. త్రిఫలను రోజూ తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**ఎలా చేస్తారు?...** ఆయుర్వేద విలువలు కలిగిన మూడు రకాల పండ్ల నుంచి తయారుచేస్తారు కాబట్టి, దీనికి త్రిఫలా చూర్ణం అనే పేరువచ్చింది. ఉసిరికాయ, తానికాయ, కరక్కాయలే ఆ మూడు రకాలైన పండ్లు. త్రిఫలా చూర్ణంలో ఒక వంతు కరక్కాయ, రెండు వంతుల తానికాయ, మూడు వంతుల ఉసిరికాయ గింజల మిశ్రమం ఉంటుంది. కరక్కాయలో పిత్తాశయాన్ని బ్యాలెన్స్ చేసే లక్షణాలు ఉంటాయి. తానికాయలో యాంటీ మైక్రోబియల్, యాంటీ అలర్జిక్ గుణాలు పుష్కలం. ఆయుర్వేదం ప్రకారం తానికాయ దగ్గు, జలుబులను తగ్గిస్తుంది. కాగా ఉసిరికాయ విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ గుణాలకు భాండాగారం. ఉసిరి మన కండ్లు, జుట్టు, చర్మం ఆరోగ్యానికి గొప్ప వరం. త్రిఫలా చూర్ణం పొడిరూపంలో, మాత్రలుగా దొరుకుతుంది. కానీ, ఆయుర్వేద వైద్యుడి సలహా మేరకే దీన్ని తీసుకోవాలి.

# అధిక బరువు తగ్గాలంటే..

జీవనశైలిలో మార్పులు.. తగ్గిన శారీరక శ్రమ.. నిద్ర వేళల్లో తేడాలు.. ఉద్యోగ టెన్షన్లు.. తదితర కారణాలతో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కరించుకోవడానికి తేలికైన మార్గం ఉందని చెబుతున్నారు. కీర దోస జ్యూస్ సరైన పరిష్కారం అంటున్నారు. కీర దోస కాయలతో జ్యూస్ చేయడానికి వాటిని ముక్కలుగా కట్ చేయాలి. అయితే, వాటిని కట్ చేస్తున్నప్పుడు తొక్కలు తీయొద్దు. తొక్కలోనూ పలు రకాల పోషకాలు ఉంటాయి. ఈ ముక్కలు మిక్సీ జార్‌లో వేసి, కొన్ని కరివేపాకు ఆకులు, నీరు పోసి మిక్స్ చేసి గ్లాస్ లో తీసుకోవాలి. తాగే ముందు నిమ్మకాయలో సగం చెక్క రసం, కొంచెం జీలకర్ర పొడి కలిపి తాగాలి. ప్రతి రోజూ ఉదయం ఈ జ్యూస్ తాగొచ్చు. ఎప్పుడు తాగినా అంతకు ముందు రెండు గంటల పాటు కడుపు ఖాళీగా ఉండాలన్న సంగతి మరిచిపోవద్దు. పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించేస్తుంది. శరీరం బరువు కూడా చాలా వేగంగా తగ్గిపోతుంది కూడా. కీర దోసలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటంతో ఈ జ్యూస్ తాగినప్పుడు కడుపు నిండిన భావన ఎక్కువగా ఉండటంతోపాటు తొందరగా ఆకలి కాదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. వేసవిలో కీర దోస ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో కీర దోస తినడం గానీ, జ్యూస్ గానీ తీసుకుంటే డీ హైడ్రేషన్ సమస్య తగ్గుతుంది.

# నాణ్యమైన ఆహారం అందరి బాధ్యత

ప్రపంచవ్యాప్తంగా కల్తీ ఆహారం తిన్న కారణంగా రోజుకు దాదాపు లక్షలాది మంది జబ్బు పడుతున్నారట. ప్రపంచ ఆరోగ్య సంస్థ జూన్ 7న 'ప్రపంచ ఆహార భద్రత దినం' సందర్భంగా పేర్కొన్న ఈ విషయం ఆందోళన కలిగించే అంశం. ఇక కల్తీ ఆహారం కాటుకు గురయ్యేవారిలో నలభై శాతం వరకు ఐదేండ్ల లోపు చిన్నారులే ఉంటున్నారు. ఆహారం నాణ్యత పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెబుతున్నది. కాగా, కల్తీ ఆహారం కారణంగా జరుగుతున్న ఆర్థిక నష్టమైతే పదకొండు వేల కోట్ల డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఇది కూడా ప్రధానంగా అల్ప, మధ్యాదాయ దేశాల్లో ఉండటం గమనార్హం. ఇది ఉత్పాదకత మీదనే కాకుండా ఆరోగ్య వ్యవస్థల మీద కూడా తీవ్రమైన దుష్ప్రభావం చూపుతుంది. కల్తీ ఆహారం కారణంగా ప్రతి ఏటా సుమారు పదిహేను కోట్ల మంది జబ్బు పడుతుంటే, 1,75,000 మంది మరణిస్తున్నారని అంచనా. ఇక ఆహార కల్తీకి కారణాలు ఎన్నో! ముఖ్యంగా వేడి వాతావరణంలో చీడపీడల బాధ ఎక్కువగా ఉంటుంది. ఇది ఆహార పదార్థాలపై సహజంగానే టాక్సిన్లు ఏర్పడటానికి దారితీస్తుంది. పైగా వాతా వరణంలో సంభవిస్తున్న అనూహ్యమైన మార్పులు కూడా ఆహార కల్తీకి కారణమవుతున్నాయి. కాబట్టి, "ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారుల ఉమ్మడి బాధ్యత. తినే తిండి నాణ్యత విషయంలో అందరికీ పాత్ర ఉంటుంది" అంటారు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ విభాగం డైరెక్టర్ సయీమా వాజెద్. అందరూ భద్రతా చర్యలు తీసుకుంటేనే ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన పోషకాహారం అందుబాటులో ఉంటుంది.



## అవని

### పల్లీలు తింటే మతిమరుపు కూడా
# తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగా ఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం. అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

**ఇన్ఫోగ్రాఫిక్‌ప్రొటీన్ల నిధులు...** నాణ్యమైన ప్రోటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

**గుండెకు అండగా...** పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.

**అల్జీమర్స్‌నూ తగ్గించగలవు...** పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెస్‌వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

**చర్మానికీ మేలు...** పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.

**మంచి చిరుతిండి...** పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్నం సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

## నినాదం మార్కెట్
## NINADAM MARKET

### మోటరోలా ఎడ్జ్ 50 నియో
# ఫోన్ లాంచింగ్..



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరిం చింది. గత నెలలోనే గ్లోబల్ మార్కెట్లోకి ఎంటరైన మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ లైటియా 700సీ కెమెరా సెన్సర్, 3ఎక్స్ టెలిఫోటో కెమెరా, ఎంఐఎల్ ఎస్టీడీ 810 మిలటరీ గ్రేడ్ సర్టిఫికెట్, మోటో ఏఐ (మోటరోలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఫూట్ ఉంటాయి. ఐదేండ్ల పాటు ఆపరేటింగ్ సిస్టమ్ (ఓఎస్) అప్ గ్రేడ్ చేయనున్నది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న మోటో ఎడ్జ్ 50, మోటో ఎడ్జ్ 50 ఫ్యూషన్, మోటో ఎడ్జ్ 50 అల్ట్రా వంటి మోటరోలా ఫ్లాగ్ షిప్ స్మార్ట్ ఫోన్ల జాబితాలో మోటరోలా ఎడ్జ్ 50 నియో జత కలిసింది. మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్.. ఫెస్టివ్ సీజన్ సందర్భంగా రూ.23,999 ధరకే సోమవారం సాయంత్రం ఏడు గంటలకు ఫ్లిప్ కార్ట్ సేల్స్ ప్రారంభం అవుతాయి. అధికారిక సేల్స్ ఈ నెల 24 మధ్యాహ్నం 12 గంటలకు మోటరోలా ఇండియా వెబ్ సైట్, ఫ్లిప్ కార్ట్, ఇతర ప్రధాన రిటైల్ స్టోర్లలో మొదలవుతాయి. నాటికల్ బ్లూ, పయిన్ సియానా, లాట్టే, గ్రిసైల్లే కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్లు లభిస్తాయి. సెలెక్టెడ్ బ్యాంకుల కార్డులపై కొనుగోలు చేస్తే రూ.1000 డిస్కౌంట్, ఎక్స్చేంజ్ బోనస్ కింద మరో రూ.1000 ధర తగ్గింపు లభిస్తుంది. రూ.2000 క్యాష్ బ్యాక్ ఆఫర్ తోపాటు రూ.8000 విలువైన అదనపు ఆఫర్లను రిలయన్స్ జియో అందిస్తోంది. మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, హెచ్డీఆర్ 10o, 3000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 1.5కే రిజొల్యూషన్ తో 6.4 అంగుళాల 10 బిట్ ఫ్లాట్ ఎల్టీపీఓ డిస్ ప్లే కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్, డోల్బీ ఆట్మోస్ తోపాటు డ్యుయల్ స్టీరియో స్పీకర్లు ఉంటాయి. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎస్వోసీ ప్రాసెసర్ తో వస్తోంది. వర్చువల్ గా మరో 8 జీబీ ర్యామ్ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 వర్షన్ పై పని చేస్తుందీ స్మార్ట్‌ఫోన్. ఐదేండ్ల పాటు సెక్యూరిటీ, ఓఎస్ అప్ డేట్స్ అందిస్తామని మోటరోలా తెలిపింది. మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ లైటియా 700సీ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్)తో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. 13 మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ సెన్సర్ కెమెరా, 10-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.

# 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024




ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ 'అమెజాన్' ప్రతి ఏడాది మాదిరే ఈ ఏడాది 'అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్-2024' ప్రకటించింది. ఎట్టకేలకు సేల్స్ తేదీలు కూడా వచ్చేశాయి. ఐ-ఫోన్ 13, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫిలిప్ 6 వంటి ప్రీమియం సెగ్మెంట్ స్మార్ట్ ఫోన్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. స్మార్ట్ ఫోన్లపై 40 శాతం వరకూ ధర తగ్గింపు లభిస్తుంది. దీంతోపాటు ఎస్బీఐ కార్డు యూజర్లు, అమెజాన్

### ప్రముఖ స్మార్ట్ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు..!

ప్రైమ్ మెంబర్లకు మరిన్ని బెనిఫిట్లు, ఎక్స్చేంజ్ బోనస్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ఈ నెల 27 నుంచి అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్-2024 ప్రారంభం అవుతుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 26 అర్ధరాత్రి నుంచే సేల్స్ ఆఫర్లు అందుబాటులోకి వస్తాయి. ఇదే సమయంలో మరో ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ 'ఫ్లిప్ కార్ట్ బిగ్ బిలియన్ డే సేల్' కూడా కూడా అందుబాటులో ఉంది. ఆపిల్ ఏ15 బయోనిక్ ఎస్వోసీ ప్రాసెసర్, డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఈ నెల 16న విడుదలైన ఐఓఎస్ 18 అప్ డేట్ తో వస్తున్న ఐఫోన్ 13పై భారీ డిస్కౌంట్లు లభిస్తాయి. శాంసంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా 5జీ, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 6, శాంసంగ్ గెలాక్సీ జడ్ ఫిలిప్ 6 ఫోన్లు తక్కువ ధరకే లభిస్తాయి. షియోమీ 14 సివి ఫోన్ తోపాటు వన్ ప్లస్ 12 సిరీస్ ఫోన్లపైనా భారీ డిస్కౌంట్లు అందిస్తోంది అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్. తాజాగా మార్కెట్లో ఆవిష్కరించిన మోటరోలా రేజర్ 50 సిరీస్ ఫోన్లపై డిస్కౌంట్లు ప్రకటించారు. టెక్నో, ఐటెల్, వివో వంటి బ్రాండెడ్ స్మార్ట్ ఫోన్లపై తక్కువ ధరలు అందుబాటులో ఉన్నాయి. డిస్కౌంట్లతోపాటు క్యాష్ బ్యాక్ ఆఫర్లు, నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు లభిస్తాయి. అమెజాన్ పే, పే లేటర్ బెస్ట్ పేమెంట్ ఆఫర్లు, కూపన్ డిస్కౌంట్లు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ఎస్బీఐ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి 10 శాతం ఇన్ స్టంట్ డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది అమెజాన్.

# జనరేటివ్ ఏఐలో లోటుపాట్లు : న్యూ టెక్నాలజీపై డచ్ బ్యాంక్ రిపోర్ట్



జనరేటివ్ ఏఐ అన్ని రంగాల్లో పెను మార్పులకు శ్రీకారం చుడుతుండగా నూతన టెక్నాలజీపై డచ్ బ్యాంక్ రీసెర్చ్ రిపోర్ట్ ఆసక్తికర వివరాలు వెల్లడించింది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీని కొత్తపుంతలు తొక్కించే సత్తా కలిగిఉన్నా నిర్దిష్ట టాస్క్‌ల విషయంలో ముఖ్యంగా గణితంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది. అనువాదం, సమ్మరైజింగ్, డ్రాఫ్టింగ్, క్రియేటివ్ కంటెంట్ వంటి పలు అంశాల్లో జనరేటివ్ ఏఐ ఉపయోగకరమని వెల్లడైనా తార్కికం, ప్రపంచంపై అవగాహన పెంపొందించడంలో దాని పరిమితులు ముఖ్యమైన అడ్డంకులుగా మిగిలిపోయాయని పేర్కొంది. కొన్ని కార్యకలాపాల్లో జనరేటివ్ ఏఐ అద్భుతంగా పనిచేస్తున్నా గణాంక టాస్క్‌ల వంటి నిర్దిష్ట అంశాల్లో ఇది ఏమాత్రం మెరుగ్గా లేదని నివేదిక తేల్చిచెప్పింది. విశ్వసనీయ డేటాను వాడినప్పటికీ అసమగ్ర సమాచారాన్ని జనరేటివ్ ఏఐ వ్యవస్థలు ఉత్పత్తి చేస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రస్తుత సొల్యూషన్స్ ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోతున్నాయని పేర్కొంది. ఏఐ మోడల్స్ విస్తృతంగా మెరుగవుతున్నా ఈ సవాళ్లు అలాగే ఉన్నాయని స్పష్టం చేసింది. ప్రతి సెట్టింగ్‌లో నూతన టెక్నాలజీ సమర్ధవంతంగా లేదని రియల్ వరల్డ్ అప్లికేషన్స్ వెల్లడిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఇక అధిక నియంత్రణతో కూడిన ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో ఏఐ వినియోగం మందకొడిగా ఉందని నివేదిక గుర్తించింది. ఈ రంగాల్లో చిన్నపాటి తప్పులు తీవ్ర పరిణామాలకు దారితీసే ముప్పు ఉండటం ఈ రంగాల్లో ఏఐ వాడకాన్ని నియంత్రిస్తున్నాయని పేర్కొంది.

# నిరసనకు ప్లాన్ చేసిన కార్మికులు..
### అదుపులోకి తీసుకుని నిర్బంధించిన పోలీసులు



**చెన్నై:** వేతనాలు పెంచాలని, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గత వారం రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు నిరసన ప్రదర్శనకు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో వంద మందికిపైగా కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. తమిళనాడులోని చెన్నైలో ఈ సంఘటన జరిగింది. చెన్నై శివారు కాంచీపురంలోని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికులు గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నారు. వేతనాలు పెంచాలని, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటీయూ)ను కార్మిక సంఘంగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న 1,800 మంది కార్మికుల్లో వెయ్యి మంది సమీపంలోని తాత్కాలిక టెంట్‌లలో కొన్ని రోజులుగా నిరసన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కార్మికులతో చర్చలు ప్రారంభించినట్లు శాంసంగ్ శుక్రవారం తెలిపింది. అయితే ఆ సంస్థతోపాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించాలని కార్మికులు నిర్ణయించారు. మరోవైపు ఈ ప్రాంతంలో స్కూల్స్, కాలేజీలు, హాస్పిటల్స్ ఉన్నందున కార్మికుల నిరసన ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. అయినప్పటికీ కార్మికులు సోమవారం నిరసనకు ప్లాన్ చేసినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలో సుమారు 104 మంది కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంచీపురం సమీపంలోని ఒక కళ్యాణ మండపంలో వారిని నిర్బంధించారు. కాగా, సమ్మె చేస్తున్న ఈ కార్మికులకు మద్దతుగా తమిళనాడులోని అధికార డీఎంకే అనుబంధ కార్మిక సంఘంతో సహా 12 యూనియన్ గ్రూపులు బుధవారం చెన్నైలో నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే దీనిపై శాంసంగ్ సంస్థ స్పందించలేదని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది.

## ఘనంగా మీలాద్ ఉన్ నబి పుట్టినరోజు వేడుకలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** మీలాద్‌ఉన్ నబి మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు వే డుకలు సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా సుల్తానాబా ద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రేడ్లు, బిస్కెట్లుపంపిణి చేసి,అనంతరం రోగుల ఆరో గ్యం మెరుగుపడాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకూడదని శాంతి మార్గంలో నడవాలని పర మతాలను గౌరవించాలని సూ చించారు.ఈ కార్యక్రమం మత పెద్దలు,నాయ కులు,యువకులు, పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి గుడికి గుంట భూమి విరాళం

### -ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ మిట్టపల్లి స్వాతి ప్రవీణ్‌కుమార్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** విఘ్నేశ్వరుడి గుడికి గుంట భూమి విరాళం అం దజేసి మనసున్న మారాజుగా ఎలక్ట్రిసిటీ కాం ట్రాక్టర్ మిట్టపల్లి స్వాతి ప్రవీణ్ కుమార్ నిలిచా డు. సుల్తానాబాద్ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ అండ్ వ్యాపారవేత్త,బిజెపి ట్రేడ్ అండ్ కామర్స్ సెల్ కన్వీనర్ కరీంనగర్ టౌన్ మిట్టపల్లి స్వాతి ప్రవీణ్ కుమార్ వినాయకుడి గుడి నిర్మాణం చేపాడు దామని తెలియగానే గుంట భూమిని అందజేసి మానవత్వాన్ని నిరూపించుకున్నాడు.ఈ సంద ర్భంగా గణేష్ ఉత్సాహ కమిటీ పూసల రోడ్డు వా రు మాట్లాడుతూ దేవుణ్ణి కోరుకుంటే కోరికలు ప్ర సాదిస్తాడో లేదో తెలియదు కానీమాప్రియ తమ నేత అడగకుండానే తనవిశాలమైనహృదయం తో ఒక గుంట స్థలాన్నివినాయకగుడినిర్మాణాని కి విరాళంగా ఇచ్చినందుకువారికిగణేష్ ఉత్సా హ కమిటీ పూసల రోడ్డు ప్రత్యేక కృతజ్ఞతలు తె లియజేశారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి



**మంథని టౌన్ సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోని గోదావరి నది వద్ద గణపతి నిమర్జనం ఏర్పాట్లనుమున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకైన నిమజ్జనోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. సోమవారం గోదావరి ఘాట్ వద్ద మరమ్మత్తులు చేయించి నిమజ్జనం కోసం భారీ క్రేను నుఏర్పాటు చేయడం తో పాటు రెస్క్యూ టీం ,గజ ఈతగాళ్ళనికూడానియమించామని,శోభాయాత్ర జరిగే రహదారుల పొడుగునా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.ప్రజలు భక్తి భావంతో శోభయాత్రను నిర్వహించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి - పాపారావు,కొట్టే పద్మ- రమేష్, చొప్పకట్ల హనుమంతురావ్,ఎస్సై రమేష్ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తమ మద్దతుదారులు ఎన్‌రోల్ మెంట్‌కు అధిక ప్రాధాన్యత నివ్వాలి

- ఎమ్మెల్సీ పోటీదారు ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి
- అర్హులకు ఎన్రోల్మెంట్ పత్రాలు అందజేసిన అధినేత నరేందర్ రెడ్డి



**సుల్తానాబాద్ సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):** తన మద్దతుదారులు ప్రతి పట్టభద్రుని ఎన్రోల్మెం ట్కు అధిక ప్రాధాన్యతనివ్వాలని ఎమ్మెల్సీ పోటీ దారు ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమ వారం సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాల యందు అర్హులైనపట్టభద్రులకుఎన్రోల్మెంట్ పత్రా లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమార్పులు తీసుకువచ్చినట్లేపట్టభద్రులు,యువత విషయంలో అధిక ప్రాధాన్యత నివ్వడంలో శ్రద్ధ వహిస్తా మన్నారు.త్వరలో జరగబోయే కరీంనగర్,నిజా మాబాద్, మెదక్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికల్లో పోటీ చేసేనాకు మొదటి ప్రాధాన్య త ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ప్రభుత్వం తరపున నిరుద్యోగులకు అండగా నిలిచి జాబ్ క్యాలెండర్ కోసం కృషి చే స్తానన్నారు.యువత,నిరుద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.ఎన్రోల్మెంట్ పై అవగా హన లేక గత ఎన్నికల్లో చాలామంది పట్టబద్దు లు ఎన్రోల్మెంట్ చేసుకోలేదన్నారు అందుకే ప్రతి ప్రాంతంలో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్రోల్మెంటుకు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**అల్వాల్, సెప్టెంబర్16 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని సూర్య నగర్‌లో కుసుగుండ్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపంలో సోమవారం ఉదయమున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం సత్యనారాయణ వ్రతం లో పాల్గొన్న కుసుగుండ్ల మల్లారెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు తదనంతరం అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న భక్తులు ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# గణపతి బొప్పా మోరియా... ఆదాలడ్డు ఖాలియా

- సుల్తానాబాద్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం
- భక్తుల కోలాహలం నడుమ.. చెరువుకు చేరిన గణనాథుడు
- కోలాటాలు ,నృత్యాలు డప్పు చప్పుళ్లతో కోలాహలంగా నిమజ్జనం
- శోభాయాత్రకు కదం తొక్కిన భక్తులు
- లడ్డు పాటలు అన్నదానాలతో ఆధ్యాత్మిక సందడి
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల గట్టి బందోబస్తు





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలంతో పాటు, పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీలు డప్పు చప్పుళ్ల తో కోలాటాలు నృత్యాలతో మ హిళలు,పిల్లలు,పురుషులు ఘనంగా నిర్వహిం చారు.గత తొమ్మిది రోజులుగా పూజలు అందు కున్న గణనాథుడు గణపతి బొప్పా మోరియా, ఆదాలడ్డు ఖాలియా అంటూ భక్తులు పెద్ద ఎత్తు న నినాదాలు చేస్తూ చెరువుకు చేర్చారు.నిమజ్జ నం సందర్భంగా సోమవారం ఉదయం గణనా థునికి ప్రత్యేక పూజలు చేసి మంచి గుమ్మడికా యతో దిష్టి తీసి వేద పండితుల మంత్రోచ్ఛారణ లతో ప్రత్యేక వాహనాలపై శోభా యాత్రకు కదం తొక్కారు,లడ్డు పాటలు అన్నదానాలు ప్రసాదా ల పంపిణీతో మున్సిపల్ కేంద్రం ఆధ్యాత్మిక శో భను అలుముకుంది.పట్టణం మొత్తం గణనా థుని ఊరేగింపులతో మారు మోగింది,పలువి నాయక ఉత్సవ కమిటీలు ప్రత్యేకమైన దుస్తులు ధరించి రంగులు చల్లుకుంటూ ఆకట్టుకున్నారు. మహిళలు పిల్లలు పెద్దలు నృత్యాలు చేస్తున్న తీరు చూపరు లను ఆకట్టుకుంది. నిమజ్జనంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుల్తా నాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వ హించారు.స్థానిక చెరువు వద్ద నిమజ్జనం చేసేం దుకు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజ మల్లు ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మారంగా చేశారు. పలుచోట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై నిమజ్జనం ఊరేగింపులను ప్రారం భించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఉత్సవ కమిటీలు ,స్థా నిక నాయకులు,ప్రజా ప్రతినిధులు,భక్తులు తది తరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి చెరువులో భారీగా గణేష్ నిమజ్జనం



**కరీంనగర్, సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):** కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఇలాంటి ఇబ్బంది కాకుండా భారీ ఏర్పాట్లు చేయడమైనది వినాయక నిమజ్జనానికి ఒక పెద్ద క్రేను, ఒక చిన్న ట్రైను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు కొత్తపల్లి చెరువులో దాదాపు 80 విగ్రహాల వరకు నిమజ్జనం చేయడం జరిగింది వినాయక నిమజ్జనం ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ప్రదీప్ కుమార్ తన సిబ్బందితో దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.అలాగే మున్సిపల్ కార్పొరేషన్ డీఈ లు కార్పొరేషన్ సిబ్బంది కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మరియు వారి మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించడం జరుగుతుంది.. కొత్తపెల్లి చెరువులో దాదాపు 600 వరకు వినాయకులను నిమజ్జనం జరుగుతుందని, మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు తెలియజేశారు కార్యక్రమం తెల్లవారి ఉదయం ఏడు గంటల వరకు జరుగుతుందని తెలియజేశారు.

## సామాజిక సేవల్లో అంజనీపుత్ర సేవలు అభినందనీయం

- మంచిర్యాల ఎస్సై సురేష్



**మంచిర్యాల, నినాదం న్యూస్ :** సామాజిక సేవల్లో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ సేవలు అభినందనీయమని,సంస్థ మరింత ముందడుగు వేయాలని మంచిర్యాల ఎస్సై సురేష్,హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు దీపేశ్ రేన్వ అన్నారు.సోమవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎస్సై,హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు,అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ లు మాట్లాడుతు అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్ర మంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుంద న్నారు.అదేవిధంగా ఎండి పిల్లి రవి మాట్లాడుతు భక్తి మార్గం ద్వారా ప్రజలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటు లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం అందరికీ శుభ ప్రదం అని ఆయన అన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు ఎస్ కిషన్, సదానందం, పలువురు డైరెక్టర్ పాల్గోన్నారు.

## వెళ్లి రావయ్యా బొజ్జ గణపయ్యా



**బెల్లంపల్లి సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలంతా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను గత తొమ్మిది రోజులుగా ఎంతో వైభవోపేతంగా,భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ఈనెల 7న వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు,మహా అన్నదానాలు ఏర్పాటు చేసి ఆ గణనాధునికి సేవలు చేస్తు భక్తి మార్గంలో తరించారు. సోమవారం నవరాత్రి దినోత్సవం పూర్తి అవుతడడంతో వినాయకుడి విగ్రహాల మండపాల వద్ద చివరి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలం పాటలు అదేవిధంగా పుట్టి కొట్టడం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలతో ఆ గణనాథునికి వీడ్కోలు పలికారు.చివరి రోజు నిమజ్జనోత్సవాలు పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక పోచమ్మ చెరువు వద్ద బెల్లంపల్లి మున్సిపల్ పాలకవర్గం పోలీసు సింగరేణి అధికారులతో నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక క్రేన్ లను,విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిమజ్జనానికి తరలి వెళ్తున్న భక్తులకు స్థానిక విశ్వహిందు పరిషత్ నాయకులు,అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మార్వాడి యువ మంచ్ సభ్యులు మంచినీళ్లు,మజ్జిగ ప్యాకెట్ లు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు.నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎసిపి ఎ రవికుమార్ ఆధ్వర్యంలో సిఐ లు అఫ్జలుద్దిన్,దేవయ్య,ఎస్ఐ లు మహేందర్,రమేష్ సింగరేణి ఎస్ ఎన్ పి సి అధికారులు,సిబ్బంది,మున్సిపల్ అధికారులు,సిబ్బంది బందోబస్తు నిర్వహించగా,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## భజన మండలి సభ్యునికి సన్మానం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్) :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఎదుల పురం పెద్ద రాజమౌళి కాలనీలో శ్రీ సిద్ధ వినాయక మండపం దగ్గర 8వ రోజు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్య పూజలో పాల్గొన్నారు. అనంతరం ముల్కనూర్ వంగర ఎస్ఐలకు శాలువాతో సత్కరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గానాలాపన చేసిన శ్రీధర్ల కుమారస్వామి నీ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శనిగరపు సదానందం, ఉపాధ్యక్షులు దండబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎడబోయిన శ్రీనివాసరెడ్డి, కొల్ల రాకేష్ రెడ్డి, అన్న రాజు, సదాశివరెడ్డి, రవి సారయ్య హరికృష్ణ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బై బై గణేశా...



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎస్సైలు సాయిబాబు, దివ్య పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని వినాయకుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటంతో సందడి చేశారు. చిన్నపిల్లల నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విగ్రహ దాత మాడుగుల కవిత రామస్వామి మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకున్నామని, ఇలాంటి శబ్ద కాలుష్యానికి తావు లేకుండా సాంప్రదాయ బద్ధంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఈశ్వరయ్య, మాడుగుల సంతోష్ కుమార్, మాడుగుల ప్రవీణ్, ఒస్కుల సుమన్, మాడుగుల తిరుపతయ్య, మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గణనాథులను దర్శించుకున్న పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని సెప్టెంబర్ 16( నినాదం న్యూస్):** మంథని మండలంలోని పుట్టపాక(చల్లపల్లి) గ్రామంలోని పలు గణనాథులను సోమవారం పుట్టపాక మాజీ సర్పంచ్ మంథని పాక్స్ చైర్మన్ కొత్త రమాదేవి - శ్రీనివాస్ గణపతులను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజలందరూ బాగుండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో అందరు బాగుండాలని ఆ భగవంతున్ని కోరారు.గణపతి నిమర్జనం ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు యువకుల అరెస్టు

**మంచిర్యాల, నినాదం న్యూస్ :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గాంధీనగర్‌లో 13సంవత్సరాల మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గాంధీ నగర్ కి చెందిన మైనర్ బాలిక తన ఇంటి సమీపంలోని ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదానం కార్యక్రమానికి వెళ్ళగా అక్కడ ఎల్పుల నవీన్,చిప్ప హరీష్ అనే ఇద్దరు యువకులు 5వందల రూపాయలు చూపించి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి,బాధితురాలి చేతిని బలవంతంగా పట్టుకోవడంతో అక్కడే ఉన్న ఆమె పిన్ని కొడుకు ఆమె చేయి విడిపించి బాధితురాలిని ఇంటికి తీసుకొచ్చాడని తెలిపారు.జరిగిన విషయాన్ని బాలిక తల్లికి చెప్పడంతో సోమవారం బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పెద్దవాగులో మంగళవారం జరగనున్న గణేశ్ నిమజ్జనం కి సంభందించి అన్ని ఏర్పాట్ల ను కాగ జ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా సోమవారం సాయంత్రం పరిశీలించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ రెవెన్యూ అధికారులు సబ్ కలెక్టర్ కు వివరించారు.

## వినాయక పూజలో మర్రి



**అల్వాల్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ లోని అల్వాల్. వెంకటాపురం. డివిషన్లోని పలు గణేష్ మండపాలలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తో కలిసి పలు గణేష్ మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. వెంకట్రావు పేట ఏకదంతా యూత్ అసోసియేషన్ వారిచే మండపమును సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. లకు ఏకదంతా యూత్ అసోసియేషన్ వారు వారికి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్లేష్ గౌడ్, ప్రేమ్, గిరి, ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు కోరారు. సోమవారం సుల్తా నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు మండ పాల్లో నెలకొన్న గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ విఘ్నేశ్వరుడి కృపా కటాక్షములు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజందరిపై ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మండపాలని ర్వాహకులు ఎమ్మెల్యే విజయరమణరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ కౌన్సిలర్లు, మండపాల నిర్వాహకులు, భక్తులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పండుగలా వేడుకలు నిర్వహించాలి
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్



**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో, సెప్టెంబర్ 16(నినాదం):** ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా మని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. మంగళ వారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకో వాలని ఆయన సూచించారు. 10 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారని తెలిపారు. ఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 16 (నినాదంన్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణం లోని సోమవారం బంధన్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణేష్ నిమజ్జనానికి సంబంధించిన భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..నిమజ్జనం ఉత్సవం సందర్భంగా ప్రజలు ఎక్కువగా రావడం జరుగుతుందని వారితో మర్యాదగా ప్రవర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాగజ్ నగర్ పట్టణంలో 250 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లావ్యాప్తంగా 950 పోలీస్ అధికారులు మరియు సిబ్బందిచే గణేష్ నిమజ్జనం బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రశాంత వాతావరణం లో నిమజ్జనానికి ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన మరియు చేయవలసి నటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని, డ్యూటీ ప్రదేశంలో ఏదైనా అవాంఛనీయ ఘటన ఎదురైనట్లయితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. సున్నిత ప్రదేశాలలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించినట్లు తెలియజేశారు. ఎవరైనా సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తమ దృష్టికి వస్తే మాత్రం వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని , ఎవరైనా అవాంఛనీయ ఘటనలు సృష్టించడానికి ప్రయత్నించినట్లయితే వారిని గుర్తించి వారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాబట్టి ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం జరిగేలా పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ గారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాగజ్నగర్ డిఎస్పీ రామానుజం, ఇన్స్పెక్టర్లు శంకరయ్య, శ్రీనివాస్ , సబ్ ఇన్స్పెక్టర్లు డి రమేష్ , మహేందర్, సుధాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సెంచరీకి చేరువలో కూరగాయల ధరలు

**సిద్ధిపేట ప్రతినిధి, సెప్టెంబర్16,(నినాదం న్యూస్):** వర్షాలు ఆగాయి, వరదలు తగ్గాయి, సామాన్యుడికి కష్టాలు పెరిగాయి, వరద నష్టం తీవ్రత కూరగాయలపై పడింది. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మరోసారి కూరగాయల ధరలు కొండెక్కాయి. సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా పోతుంది. భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల పంట నష్టపోవడంతో దిగుబడి తగ్గింది. దీంతో కూరగాయల ధరలు మండిపోతున్నాయి. దాదాపు అన్ని రకాల కూరగాయల ధరలు సెంచరీకి చేరువయ్యాయి. ఈ సీజన్‌లో అందరికి అందుబాటులో ఉండే కూరగాయాలు, ఆకుకూరల ధరలు భారీ వర్షాల కారణంగా పెరిగిపోయాయి. ముందు ముందు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్థులు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు కురిసాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ, అతి భారీ వర్షాలు కురిశాయి. దీంతో కూరగాయల సాగు దెబ్బ తీసింది, గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. చాలాచోట్ల కూరగాయల తోటలు మునిగిపోయాయి. మరికొన్ని చోట్ల వరదలకు కొట్టుకు పోయాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో అన్ని రకాల కూరగాయల ధరలు యాభై శాతం వరకు పెరిగాయి.



## విచ్ఛిన్నకర శక్తుల నుండి దేశాన్ని కాపాడడమే ఏచూరికి ఘన నివాళి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 16 (నినాదం న్యూస్):** భారతదేశం కార్పొరేట్ శక్తుల దోపిడీలో, మరోపక్క మతోన్మాద విచ్ఛిన్నకర శక్తుల చర్యలతో దేశంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంలో సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలకు తీరని లోటని సిపిఎం జిల్లా నాయకులు అన్నారు. సోమవారం చెన్నూరు పట్ట ణంలోని తాపీ మేస్త్రీల భవనంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు దేశ ప్రజలకు,కష్టజీవుల ఉద్యమాలకు తీవ్రమైన ఆటంకంగా ఉందని తాను నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపెడు తో దేశ అభివృద్ధికి తన జీవిత కాలమంతా పనిచేశారని ఆయన సేవలు కొనియాడారు. రాజ్యసభ సభ్యుడిగా ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా పోరాటాలు రూపొం దించే శక్తిగా ఉంటు,సామాజిక తరగతులకు అండగా నిలిచిన మహనీయుడని, అదేవిధంగా ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలు పునిచ్చారు. సిపిఐ, ఐఎఫ్టియు, ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, వివిధ ప్రజా సంఘాల నాయకులు సీతారాం ఏచూరి చేసిన కృషిని కొనియాడుతు,ఆయన బాటలో ప్రయాణం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యు రాలు దాసరి రాజేశ్వరి, నేన్నెలా సమ్మయ్య, గోపీనాథ్, మంత్రి మల్లేష్, చకినారపు మల్లేష్, వేముల రమేష్, కావిరి రవి, బోగే నాగజ్యోతి, సిడం సమ్మక్క, రాతిపల్లి నాగేష్, తుమ్మ రేణుక, బోన్ల సరిత, మధుకర్, కృష్ణమాచారి, రమాదేవి, సహనా భేగం, యామిని, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం ఉత్సవాలు

**నగరంలోని పాత బజార్ నంబర్ వన్ వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి శోభయాత్రను ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, సెప్టెంబర్ 16(నినాదం న్యూస్):** కరీంనగర్‌లో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు వైభవంగా సాగాయి. నగర వ్యాప్తంగా వాడ వాడలో తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులు శోభయాత్రతో బయలుదేరి నిమజ్జనం అయ్యారు. గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నగరంలో మొట్ట మొదటగా పూజలందుకొని బయలుదేరే పాత బజార్ 1 వ నెంబర్ వినాయకుడికి మంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్ యాదగిరి సునీల్ రావు చివరి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గణనాథున్ని శోభయాత్రను ప్రారంబించి నిమజ్జనం కు తరలించారు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు చింతకుంట కెనాల్ నిమజ్జనం పాయింట్ ను సందర్శించారు. శోభయాత్రగా బయలు దేరి నిమజ్జనం కు వచ్చిన గణనాథులను నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రేన్ల సహాయంతో నిమజ్జనం చేశారు. నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గణనాథులను నిమజ్జనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ పలువురు పాలకవర్గ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

నినాదం సినిమా

## దేవర ప్రీ రిలీజ్ ఈవెంట్




మహేశ్‌బాబు గెస్ట్ అంటూ ప్రచారం

'దేవర' ప్రీ రిలీజ్ ఈవెంట్‌పై వార్తలు దుమారం రేపుతున్నాయి. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నటుడు మహేశ్ వస్తున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, మలయాళం, తమిళం భాషలలో సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'అరవింద సమేత వీర రాఘవ' వంటి బ్లాక్ బస్టర్ తరువాత ఎన్టీఆర్ సోలోగా వస్తుండటంతో ఈ మూవీపై ఇటు టాలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా వైడ్‌గా భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా 5 లక్షలకు పైగా టికెట్స్ బుక్ అయినట్లు మేకర్స్ ప్రకటించారు. మరోవైపు రీసెంట్‌గా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేయగా.. రికార్డు వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ భారీ ఎత్తున్న ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు టాలీవుడ్ నుంచి సూపర్ స్టార్ మహేశ్ బాబుని పిలవాలని దేవర టీం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే భరత్ అనే నేను ఈవెంట్‌కు ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా వచ్చి సందడి చేశాడు. దీంతో అప్పటినుంచి మహేశ్-తారక్‌ల మధ్య బాండింగ్ మరింత ఎక్కువ అయ్యింది. అయితే ఈ ఈవెంట్‌కు మాత్రం మహేశ్ వస్తే అభిమానులకు ఆనందానికి హద్దు లేకుండా పోతుందని చెప్పవచ్చు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాకు జనతా గ్యారేజ్ ఫేం కొరటాల శివ దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. సైఫ్ అలిఖాన్ విలన్ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, గెటప్ శ్రీను తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

### త్వరలోనే పట్టాలెక్కనున్న 'ధూమ్ 4'

కీలక పాత్రలో కనిపించనున్న సూర్య


బాలీవుడ్‌లో తెరకెక్కిన హెయిస్ట్ యాక్షన్ ఫిల్మ్స్‌లో 'ధూమ్' కు విశేష ఆదరణ ఉంది.



2004లో తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే పలు సీక్వెల్స్ వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అవన్నీ సూపర్ హిట్స్ అందుకున్నాయి. ఈ ఫ్రాంఛైజీలోనే త్వరలో 'ధూమ్ 4' పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. చిత్ర నిర్మా ణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈమేరకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'ధూమ్, పార్ట్ 2, 3'లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కీ వర్క్ చేస్తున్నారని.. ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు అనుగుణంగా భారీస్థాయిలో దీనిని సిద్ధం చేసేందుకు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలాఉండగా, ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు సూర్య కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ముఖ్యమైన ప్రతి నాయకుడి పాత్రలో సూర్య నటించనున్నారని.. ఈవిషయంపై చిత్రబృందం ఇప్పటికే ఆయన్ని సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రోల్‌లో యాక్ట్ చేసేందుకు ఆయన ఆసక్తి చూపారని టాక్. దీనిపై పలువురు సినీప్రియులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. మరి కొంతమంది మాత్రం అధికారిక ప్రకటన కోసం వేచి చూస్తున్నామని అంటున్నారు.

## వివాహ బంధంతో ఒక్కటైన నటుడు సిద్దార్థ్, నటి అదితిరావు హైదరీ

నటుడు సిద్దార్థ్ , నటి అదితిరావు హైదరీ నటుడు సిద్దార్థ్ , నటి అదితిరావు హైదరీ తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వనపర్తిలోని దేవాలయంలో వీరి వివాహం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. నువ్వే నా సూర్యుడు.. నువ్వే నా చంద్రుడు.. అలాగే నువ్వే నా తారాలోకం. మిసెస్ అండ్ మిస్టర్ అదు సిద్ధు' అని అదితి క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. సిద్దార్థ్‌తో రిలేషన్ గురించి అదితి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'మహా సముద్రం' షూట్‌లో తమ మధ్య పరిచయం ఏర్పడిందన్నారు. కొంతకాలానికి అది స్నేహంగా మారిందన్నారు. తనకెంతో ఇష్టమైన ప్రదేశంలో సిద్దార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని చెప్పారు. మా నాన్నమ్మ అంటే నాకెంతో ఇష్టం. హైదరాబాద్‌లో ఆమె ఒక స్కూల్ ప్రారంభించారు. అది నాకెంతో ప్రత్యేకం. నా చిన్ననాటి రోజులు అక్కడే ఎక్కువగా గడిపా. కొన్నేళ్లక్రితం ఆమె కన్నుమూశారు. ఈ విషయం సిద్దార్థ్‌కు తెలుసు. ఓ రోజు నా వద్దకువచ్చి.. ఆ స్కూల్‌కు తీసుకువెళ్లమని అడిగాడు. మార్చిలో మేమిద్దరం అక్కడికి వెళ్లాం. మోకాళ్లపై కూర్చొని.. అతను నాకు ప్రపోజ్ చేశాడు. ఆమె ఆశీస్సుల కోసమే తాను అక్కడ ప్రపోజ్ చేసినట్లు చెప్పాడని అదితి చెప్పారు. అయితే సిద్దార్థ్ గతంలోనే పెళ్లి చేసుకోగా..అతనికిది రెండో వివాహం.





## ప్రేమకు బ్రేకప్ చెప్పేశా

సినీ సెలబ్రిటీల విషయంలోనూ ఇలాంటివి చూస్తూనే ఉంటాం. తాజాగా 'సీతారామం' ఫేం మృణాల్ ఠాకుర్‌కు కూడా బ్రేకప్ అయిందట. ఏడు నెలల క్రితం బ్రేకప్ జరిగిన విషయాన్ని తాజాగా రివీల్ చేసింది. ఇటీవల ఆమె ఓ పాడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ తన లవ్ స్టోరీస్ గురించి చెప్పింది. ఒక వ్యక్తి జీవితంలోకి సరైన వ్యక్తి భాగస్వామిగా రావడానికి కాస్త సమయం పడుతుంది. ఈలోపు జీవితంలోకి వచ్చివెళ్లేవాళ్లు చాలామంది ఉంటారు. ఫైనల్‌గా మనకు ఎవరు సూట్ అవుతారనేది మనకే తెలుస్తుంది. ఆ విషయంలో పక్కాగా క్లారిటీ ఉండాలి. నేను గతంలో ఓ వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నా. కానీ నటితో డేటింగ్ అతడికి ఎందుకో ఇష్టం లేదు. పద్ధతి గల కుటుంబం నుంచి వచ్చానని చెప్పాడు. ఆ మాట నాకు నచ్చలేదు. దీంతో బ్రేకప్ చెప్పేసుకున్నాం. ఏడు నెలల క్రితమే నాకు బ్రేకప్ అయింది. అయితే నన్ను చేసుకునే వాడికి లుక్స్ లేకపోయినా పర్లేదు కానీ మంచి మనిషి అయ్యుండాలి' అని మృణాల్ ఠాకుర్ చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో బ్రేకప్స్ జరిగాయి కానీ మరీ బాధ పడిపోయేంతలా ఏం కాలేదని మృణాల్ చెప్పింది. మ్యూచ్‌వల్ అండర్‌స్టాండింగ్‌తోనే విడిపోయామని పేర్కొంది. హిందీ సీరియళ్లతో కెరీర్ ప్రారంభించిన మృణాల్ 'సీతారామం' తెలుగులో బ్లాక్ బస్టర్ ఎంట్రీ ఇచ్చింది. 'హాయ్ నాన్న', 'ఫ్యామిలీస్టార్' తదితర చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా ఉంది.

## వైవిధ్యమైన కథతో గొర్రె పురాణం

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న నటుడు సుహాస్ (ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గొర్రె పురాణం' బాబీ దర్శకుడు. సెప్టెంబర్ 20న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒక గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఒక గొర్రె వల్ల గొడవలు మొదలు కావడం.. దానిపై కేసు పెట్టడం వంటి అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆక ట్టుకునేలా సాగింది. విలక్షణమైన పాత్రలతో తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు హీరో సుహాస్. గత నెల 'ప్రసన్నవదనం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంచి విజయాన్ని అందుకున్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గొర్రెపురాణం సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. ఫోకల్ సినిమాస్ బ్యానర్‌పై ప్రవీణ్ రెడ్డి సినిమాను నిర్మి స్తున్నాడు. విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉండడంతో ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక గొర్రె చేసిన పని వలన రెండు మతాలకు చెందిన ప్రజలు గొడవపడుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. అయితే అసలు గొర్రెకు హిందు, ముస్లింలకు మధ్య గొడవ ఏంటి.. రెండు మతాలకు చెందిన ఆ ఊరి ప్రజలు అసలు గొర్రెను ఎందుకు చంపాలి అనుకుంటారు. సుహాస్ జైలులో ఎందుకు ఉంటాడు. గొర్రెకు సుహాస్‌కు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా సినిమా చూడాల్సిందే.




## డ్రగ్స్‌తో ఎలాంటి సంబంధం లేదు

### పదేపదే ప్రచారంపై నటి హేమ మండిపాటు



బెంగళూరు రేవ్ పార్టీలో టాలీవుడ్ సినీ నటి హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు కేసు నమోదు కాగా..తాను డ్రగ్స్ తీసుకోలేదని హేమ వాదిసతోంది. హేమ డ్రగ్స్ తీసుకున్నట్టు నివేదికలో పేర్కొన్న పోలీసులు ఎండీఎంఏ మెడికల్ రిపోర్ట్‌ను కూడా జత చేశారు. ఈ కేసులో నటి హేమతో పాటు 88 మంది డ్రగ్స్ తీసుకున్నారని పోలీసులు వివరించారు. చార్జిషీట్‌లో రేవ్ పార్టీ నిర్వాహకులుగా 9 మందిని పేర్కొన్నారు. అయితే తాను డ్రగ్స్ తీసుకున్నట్లు పలు మీడియా ఛానళ్లు ప్రచారం చేయడంపై నటి హేమ మండి పడ్డారు. ఈ సందర్భంగా ఒక వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. నేను డ్రగ్స్ తీసుకున్నట్లు గతంలో ఎలా అయితే పలు మీడియా ఛానళ్లు ప్రచారం చేశారో.. అదే పాత వార్తలను తీసుకువచ్చి మళ్లీ ప్రచురిస్తున్నారు. హేమకు పాజిటివ్ వచ్చింది అంటూ ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు. పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్ నేనే ఇంకా చూడలేదు. మీరు ఎలా చూశారు అంటూ మీడియాపై మండిపడింది హేమ. తానే స్వయంగా మీడియా పెద్దల వద్దకు వస్తానని.. వారే టెస్ట్ చేయించాలని హేమ సవాల్ విసిరారు. డ్రగ్స్ తీసుకున్నట్లు తేలితే ఎంతటి శిక్షైనా అనుభవిస్తానని నెగిటివ్ వస్తే తనకు న్యాయం చేయాలన్నారు. పరువు కోసం చచ్చిపోవడానికైనా సిద్ధమని హేమ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741